


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1


మోదీపై ప్రజల విశ్వాసం పెరుగుతోంది -సీఎం




సంపుటి : 14 సంచిక : 127 తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 07-05-2026 పేజీలు :12 వెల :03/-


# భారీ పెట్టుబడులకు ఆమోదం

## ఏపీ సచివాలయంలో రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం



**రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు 17వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదం తెలిపింది. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 17వ ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టులు 39 వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించనున్నాయి. విశాఖపట్నంలో రిలయన్స్ సంస్థ రూ.1 లక్ష కోట్లతో భారీ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది.సత్యసాయి జిల్లాలో రూ.51 వేల కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ లభించింది.**

సీసీటీవీ ఫుటేజ్, మొబైల్ టెక్నాలజీ, కాల్స్ ఆధారంగా నిందితులను గుర్తించారు. మొత్తం 21 మంది నిందితుల్లో ఇప్పటివరకు ఏడుగురిని అరెస్ట్ చేశారు. వీరిలో డ్రైవర్లు, టెక్ ఉద్యోగులు, లాజిస్టిక్స్ సిబ్బంది ఉన్నారు. అరెస్ట్ అయిన వారి నుంచి రూ. 1.26 కోట్ల నగదుతో పాటు ఇన్నోవా, బీఎండబ్ల్యూ కార్లు, 13 సెల్ ఫోన్లు,3 కత్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దోపిడీల సమయంలో బాధితులను బెదిరించి బంగారం, నగదు అపహరించినట్లు పోలీసుల విచారణలో తేలింది. నిందితుల వద్ద నుంచి కీలక ఆధారాలను సేకరించారు. పరారీలో ఉన్న మిగిలిన నిందితుల కోసం ప్రత్యేక పోలీస్ బృందాలు గాలింపు కొనసాగిస్తున్నాయి. ఎట్టపరిస్థితుల్లో వదలం: ఎస్పీ సతీష్ నేరస్థులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఎస్పీ సతీష్ కుమార్ స్పష్టం చేశారు. కేసు దర్యాప్తు ఇంకా కొనసాగుతోందన్నారు. నిందితులను కోర్టులో హాజరుపరిచిన తర్వాత కస్టడీలోకి తీసుకుంటామని ఎస్పీ సతీష్ తెలిపారు.



# విలువలు లేని పార్టీ వైసీపీ-డీబీవీ

## వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి స్వామి తీవ్ర ఆగ్రహం

### రాజకీయాల్లో విలువలు లేని పార్టీ వైసీపీ అని ఎద్దేవా చేశారు

**ఒంగోలులో టీడీపీ పార్లమెంట్ నూతన భవనానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి డీబీవీ స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, ఉమ్మడి జిల్లా టీడీపీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జ్‌లు, నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి డీబీవీ స్వామి మాట్లాడారు.**

దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావు వేసిన పునాదులతో 44 ఏళ్ల నుంచి టీడీపీ జెండా రెపరెపలాడుతోందని మంత్రి ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ చంద్రబాబు, లోకేశ్ పార్టీని మరింత బలోపేతం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ప్రజాసంక్షేమం, సామాజిక న్యాయం కోసం టీడీపీ పనిచేస్తోందని పేర్కొన్నారు. టీడీపీ ఆవిర్భావంతోనే సమాజంలో వచ్చాయని చెప్పుకొచ్చారు.

# టీవీకే చీఫ్ విజయ్‌కు గవర్నర్ షాక్



టీవీకే చీఫ్ విజయ్‌కు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ షాక్ ఇచ్చారు. తగినంత మెజారిటీ చూపించలేకపోవడంతో విజయ్ ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ అనుమతి నిరాకరించారు. ప్రభుత్వం ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేలు తప్పనిసరని గవర్నర్ స్పష్టం చేశారు. దీంతో తక్షణం ప్రభుత్వం ఏర్పాటుపై సస్పెన్స్ కొనసాగుతోంది.మధ్యాహ్నం 3.30 గంటలకు రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను విజయ్ కలుసుకున్నారు.

# గాలిలో మేడలొద్దు గట్టి పునాదే ముద్దు

### విద్యా విధానాల జోలికి వెళ్లని మంత్రి లోకేష్



అమరావతి బ్యూరో : విద్యాశాఖలో ఫ్యాన్సీ విదేశీ విధానాలకు దూరంగా, పునాది దశ నుంచే సంస్కరణలు చేపట్టాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిర్ణయించినట్లు ఆ శాఖ తెలిపింది. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే, ఎఎస్ఇఆర్ నివేదికల ప్రకారం విద్యార్థుల్లో ప్రణాళికలు అమలు చేస్తున్నారని పేర్కొంది. దేశంలోనే తొలిసారి రాష్ట్రవ్యాప్తంగా **38,391** ప్రాథమిక పాఠశాలల్లో గ్యారెంటీడ్ ఫౌండేషన్ లిటరసీ న్యూమరసీ (జిఎఫ్ఎల్ఎన్) ప్రారంభమైందని తెలిపింది.

# ‘ప్రాజెక్ట్ ఫ్రీడమ్’ నిలిపివేత



వాషింగ్టన్ : ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ ముగిసింది : రూబియో. ఈ చర్య అమెరికా వైఫల్యానికి నిదర్శనం : ఇరాన్ హర్మూజ్ జలసంధి మీదుగా రాకపోకలు సాగించే నౌకలకు భద్రత కల్పిస్తామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మోసపూరితంగా ప్రకటించిన ‘ప్రాజెక్ట్ ఫ్రీడమ్’ రెండు రోజులకే ఆగిపోయింది. మధ్యప్రాచ్యంలో ఘర్షణలకు ముగింపు పలికేందుకు ఇరాన్‌తో జరుపుతున్న చర్చల్లో గణనీయమైన పురోగతి కన్పిస్తోందని, ప్రాజెక్ట్ ఫ్రీడమ్‌ను నిలిపివేస్తున్నానని ట్రంప్ తెలియజేశారు. ఈ మేరకు ఆయన ట్రూత్ సోషల్‌లో పోస్ట్ పెడుతూ ఇరాన్ ప్రతినిధులతో పూర్తి, తుది ఒప్పందం కుదుర్చుకునే దిశగా గొప్ప పురోగతి సాధించామని చెప్పారు. ‘పాకిస్తాన్, మరికొన్ని దేశాల అభ్యర్థన మేరకు ఇరాన్‌పై సాగించిన పోరులో సాధించిన సైనిక విజయాలను దృష్టిలో పెట్టుకొని .ఇరాన్ ప్రతినిధులతో పూర్తి, తుది ఒప్పందం కుదుర్చుకునే దిశగా గొప్ప పురోగతి సాధించామన్న వాస్తవాన్ని గమనంలో ఉంచుకొని ప్రాజెక్ట్ ఫ్రీడమ్‌ను కొద్ది కాలం పాటు నిలిపివేస్తున్నాను. జలసంధిలో ఉద్రిక్తతలకు దారితీసింది. తన నౌకలపై ఇరాన్ దాడులు చేస్తోందని యుఎఇ ఆరోపించింది. ఇరాన్‌కు చెందిన ఏడు చిన్న పడవలను ధ్వంసం చేశామని అమెరికా తెలిపింది. ట్రంప్ తాజా ప్రకటన అమెరికా వైఫల్యానికి నిదర్శనమని ఇరాన్ పేర్కొంది. ఆపరేషన్ ఫ్రీడమ్‌ను నిలిపివేస్తున్నామని ట్రంప్ ప్రకటించడానికి కొన్ని గంటల ముందు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో ఓ ప్రకటన చేస్తూ ఫిబ్రవరి 28న ప్రారంభించిన ‘ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ’ తన లక్ష్యాలను సాధించింది కాబట్టి అది ముగిసిందని పేర్కొన్నారు. ఇరాన్‌తో చర్చలలో గొప్ప పురోగతి సాధించామంటూ ట్రంప్ చేసిన ప్రకటనతో చమురు ధరలు తగ్గుముఖం పట్టాయి. బ్రెంట్ క్రూడ్ 2.8 శాతం తగ్గింది. బ్యారల్ చమురు ధర 106.7 డాలర్లు పలికింది. అమెరికా చమురు బెంచ్‌మార్క్ డబ్ల్యూటీఐ కూడా 3.3 శాతం తగ్గి బ్యారల్ చమురు ధర 98.8 డాలర్లకు చేరింది. సోమవారం బ్యారల్ చమురు ధర 114.4 డాలర్లు పలికిన విషయం తెలిసిందే. 2026లో చమురు ధర ఈ స్థాయికి పెరగడం ఇదే మొదటిసారి.

# పాలీసెట్ ఫలితాలలో

# మేఘనా కోచింగ్ సెంటర్ ప్రభంజనం





**నంద్యాల ప్రతినిధి మే -06 (పల్లె వెలుగు ) :**

**2026- పాలీసెట్ ఫలితాలలో మేఘనా కోచింగ్ సెంటర్ ప్రభంజనం సృష్టించింది. కోచింగ్ సెంటర్ డైరెక్టర్. సి అర్ జయ సింహా రెడ్డి తెలిపారు.మేఘన కోచింగ్ సెంటర్ నుంచి 196 మంది విద్యార్థులు కోచింగ్ తీసుకోగా 191 మంది విద్యార్థులు అర్హత సాధించారు.**

99% మంది విద్యార్థులు పాలీసెట్ అర్హత సాధించారు, కే సురేష్ కుమార్ 120 మార్కుల గాను 113 మార్కులు సాధించి స్టేట్ లెవెల్ లో 658 ర్యాంక్ సాధించాడు. అదేవిధంగా శ్రీవల్లి 120 మార్కుల గాను 90 మార్కులు సాధించి స్టేట్ లెవెల్ లో 5798 ర్యాంక్ ..... మోహన్ గౌడ్ 120 మార్కుల గాను 87 మార్కులు సాధించి స్టేట్ లెవెల్ లో 6739 ర్యాంక్..... భార్గవ్ రెడ్డి 120 మార్కుల గాను 82 మార్కులు సాధించి స్టేట్ లెవెల్ లో 9293 ర్యాంక్ , ఇదేవిధంగా 5000 లోపు 10 మంది విద్యార్థులు 10 వేల లోపు 23 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించడం జరిగింద న్నారు, ఈ ర్యాంకులు సాధించడానికి కృషిచేసిన మా అధ్యాపక బృందమైన శివ సార్ కి, విష్ణు కి, జమాల్ కి, వంశి కి, విజయకి, నరేష్ కి , కోచింగ్ సెంటర్ డైరెక్టర్. సి అర్ జయ సింహారెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# 2026- పాలీసెట్ ఫలితాలలో మేఘనా కోచింగ్ సెంటర్ ప్రభంజనం

పల్లె వెలుగు నంద్యాల రూరల్.



మేఘన కోచింగ్ సెంటర్ నుంచి 196 మంది విద్యార్థులు కోచింగ్ తీసుకోగా 191 మంది విద్యార్థులు అర్హత సాధించారు. 99% మంది విద్యార్థులు పాలీసెట్ అర్హత సాధించారు, కే సురేష్ కుమార్ హాల్ టికెట్ నెంబర్ (6511272)- 120 మార్కుల గాను 113 మార్కులు సాధించి స్టేట్ లెవెల్ లో 658 ర్యాంక్ సాధించాడు. అదేవిధంగా 2.కె శ్రీవల్లి హాల్ టికెట్ నెంబర్ (6611059), 120 మార్కుల గాను 90 మార్కులు సాధించి స్టేట్ లెవెల్ లో 5798 ర్యాంక్ , 3.కె మోహన్ గౌడ్ హాల్ టికెట్ నెంబర్ 6611129 120 మార్కుల గాను 87 మార్కులు సాధించి స్టేట్ లెవెల్ లో 6739 ర్యాంక్.. భ 4.కె భార్గవ రెడ్డి హాల్ టికెట్ నెంబర్ 6561009. 120 మార్కుల గాను 82 మార్కులు సాధించి స్టేట్ లెవెల్ లో 9293 ర్యాంక్ , ఇదేవిధంగా 5000 లోపు 10 మంది విద్యార్థులు 10 వేల లోపు 23 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించడం జరిగింది. ఈ ర్యాంకులు సాధించడానికి కృషిచేసిన మా అధ్యాపక బృందమైన శివ కి, విష్ణు కి, జమాల్ సార్ కి, వంశి సార్ కి, విజయ సార్ కి, నరేష్ కి , కోచింగ్ సెంటర్ డైరెక్టర్. సి ఆర్.జయ సింహారెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ర్యాంకులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు కోచింగ్ సెంటర్ డైరెక్టర్. సి ఆర్.జయ సింహారెడ్డి మెమొంటో లతో సత్కరించారు. ఈ ర్యాంకులు సాధించడానికి కృషిచేసిన అధ్యాపక బృందానికి మరియు విద్యార్థిని విద్యార్థులకు నా ప్రత్యేక శుభాకాంక్షలు, అందరికీ నా హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# అందరికీ నోటీసులు ఇవ్వండి



బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 6:

బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంత జుటూరు గ్రామంలో ని రక్షిత మంచినీటి సరఫరా పథకం ద్వారా విద్యుత్ మోటార్లు ఏర్పాటు చేసుకొని నీరు పొందుతున్న వారందరికీ నోటీసులు ఇవ్వాలని దళిత కుటుంబాలు డిమాండ్ చేస్తున్నాయి. సంత జుటూరు గ్రామంలో ని ఎస్సీ కాలనీలో రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు మండల పరిషత్ సిబ్బంది ఎస్ఐ జగన్మోహన్ పోలీసులు, మంగళవారం ఎస్సీ కాలనీలో పర్యటించారు. కాలనీలో అక్రమంగా మోటర్లు వేసుకొని నీళ్లు పారించుకుంటున్నారని పంచాయతీ కార్యదర్శి నోటీసులను ఇవ్వడం జరిగింది. ఈ మేరకు అధికారులు అందరూ కాలనీని సందర్శించి మోటార్లను తొలగించే ప్రయత్నం చేశారు. ఈ విషయంపై అక్కడ ఉన్న 20 కుటుంబాలకు సంబంధించిన వ్యక్తులు అడ్డు చెప్పారు. గ్రామంలో తమ కుటుంబాలే మోటార్లు వేసుకొని నీటిని వినియోగించుకోవడంలేదని, అందరూ మోటార్లు వేసుకొని నీటిని వినియోగించుకుంటున్నారని, వారందరి మోటార్లను కూడా తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై బుధవారం సంబంధిత ఎంపీడీవో గాయత్రీ ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. మోటార్లను ఎటువంటి పరిస్థితులలోనూ తొలగించమని, జిల్లా కలెక్టర్ ను కలిసి ఈ విషయాన్ని వివరిస్తామని దళిత కుటుంబాలు ఎంపీడీవో తో చెప్పుకున్నారు. అయితే గ్రామంలో మోటార్లు వేసుకొని నీటిని వినియోగించుకుంటున్న వ్యక్తులందరికీ నోటీసులు ఇవ్వమని ఎంపీడీవో గాయత్రి సంబంధిత కార్యదర్శిని ఆదేశించినట్లుగా సమాచారం.

# జిల్లా డిప్యూటీ గణాంకాధికారిగా అరుణాదేవి

బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 6 :



నంద్యాల జిల్లా డిప్యూటీ ఘనంగా అధికారిగా అరుణాదేవి నియమితులయ్యారు. బండి ఆత్మకూరు తాసిల్దార్ కార్యాలయంలో సహాయ గణంకా అధికారిగా పనిచేస్తున్న అరుణాదేవికి జిల్లా డిప్యూటీ గణాంకాధికారిగా పదోన్నతిని ఇస్తూ డైరెక్టర్ ఆఫ్ ఎకనామిక్స్ మరియు గణాంకాధికారి గోపాల్ ఉత్తర్వులను జారీ చేశారు. పదోన్నతి పొందిన అరుణాదేవిని మండల తాసిల్దార్ పద్మావతి తోపాటు రెవిన్యూ సిబ్బంది అభినందించారు.

# కళారాధన సేవలు ప్రశంసనీయం: మంత్రి ఫరూక్





"కళా సాధన" లలిత కళల వేసవి శిక్షణ శిబిరం కరపత్రాలు ఆవిష్కరించిన మంత్రి ఫరూక్.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

కళారాధన సాంస్కృతిక సంస్థ ప్రతిఏటా మే నెలలో కళా సాధన పేరిట నిర్వహించే ఉచిత లలిత కళల శిక్షణ శిబిరం కరపత్రాలు, పోస్టర్స్ రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కృష్ణ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ కళారాధన సాంస్కృతిక సంస్థ గత 25 సంవత్సరాలుగా విద్యార్థులకు వేసవిలో ఉచితంగా లలిత కళలలో శిక్షణ ఇవ్వడమే కాకుండా వారితో ప్రదర్శనలు ఏర్పాటు చేసి ప్రోత్సహిస్తున్నారని,ఆగస్టులో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని వేలాది విద్యార్థులకు అనేక అంశాలలో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసి వారిలో ఉన్న సృజనాత్మక శక్తుల్ని గుర్తిస్తున్నారని, అనేక పద్య, సాంఘిక, బాలల నాటకాలు తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వ నంది ఉత్సవాలలో, రాష్ట్రవ్యాప్తంగా పరిషత్తులలో ప్రదర్శించి వందలాది బహుమతులు తీసుకువచ్చి నంద్యాల కళా వైభవాన్ని రాష్ట్ర, దేశవ్యాప్తంగా తీసుకువెళ్లారని ప్రశంసించారు. ఈ సందర్భంగా డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నెలరోజుల ఉచిత శిక్షణ తర్వాత జూన్ రెండవ తేదీ ఎన్టీఆర్ పురపాలక టౌన్ హాల్లో శిక్షణ పొందిన వారి చేత ప్రదర్శనలు ఏర్పాటు చేసి ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ డాక్టర్ రవి కృష్ణ కళా రంగానికి చేస్తున్న సేవలను అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మహమ్మద్ రఫీ, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి,ఐఎంఏ మహిళ విభాగం వైద్యులు డాక్టర్ మాధవి, డాక్టర్ వసుధ ,డాక్టర్ నర్మద,డాక్టర్ శైలజ, డాక్టర్ లలిత, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కళారాధన కార్యనిర్వాహక కార్యదర్శులు అన్నెం శ్రీనివాసరెడ్డి, రంగనాథ్, సాహితీ విభాగం కార్యదర్శి డాక్టర్ నీలం వెంకటేశ్వర్లు, శిక్షణ శిబిరం కోచ్ లు శివకుమార్, నాగేంద్ర, మజీద్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా బిల్లు ఓడించామని సంబరాలు చేసుకున్న పార్టీలకు ఓటు అనే చెప్పుతో బుద్ధి చెప్పారు

నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ఇటీవల పార్లమెంట్ లో మహిళా బిల్లు ఓడించామని సంబరాలు చేసుకున్న డి ఎం కె, తృణమూల్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీలకు ఓటు అనే చెప్పుతో కొట్టి ఓడించి మహిళలే బుద్ధి చెప్పారని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. బుధవారం నంద్యాల నూనెపల్లె మార్కెట్ యార్డు ఆవరణలో నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయం నిర్మాణంకు ఘనంగా భూమి పూజ చేశారు. ఈ సందర్బంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్ డి ఏ ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్ లో మహిళా రిజర్వేషన్ బిల్లు పెడితే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు దక్కకూడదు అన్న దురుద్దేశ్యంతో కాంగ్రెస్, వాటి అనుబంధ కూటమి డి ఎం కె, తృణమూల్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీలు మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ లో తీవ్రంగా వ్యతిరేకించి బిల్లు ఓడిపోవడానికి కారణం అయ్యాయని, మహిళా బిల్లు ఓడించామని పార్లమెంట్ లోనే సంబరాలు చేసుకున్న కాంగ్రెస్, డి ఎం కె, తృణమూల్ కాంగ్రెస్ పార్టీలకు ఆనాడే చెప్పాను మీకు తగిన గుణపాఠం తప్పదని, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో




మహిళలు ఓటు అనే చెప్పుతో కొట్టి ఓడించి బుద్ధి చెప్పారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. రాబోవు ఆరు నెలల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్ డి ఏ ప్రభుత్వం పార్లమెంట్ లో మహిళా రిజర్వేషన్ బిల్లు పెట్టి ఆమోదం పొంది మహిళలకు ఇచ్చిన హామీ మేరకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్న ధీమా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వ్యక్తం చేశారు.

# అయ్యా కొంచెం పక్కకు జరగండి ఎంపీ శబరమ్మకు మా కష్టం చెబుకుంటే పరిష్కారం అయితది

టీడీపీ జిల్లా ఆఫీస్ భూమి పూజ వద్ద కూడా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రజల నుంచి వినతుల స్వీకరణ.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ఓ మహిళల తన వికలాంగురాలై బిడ్డను అతి కష్టంపై సంకన వేసుకొని అయ్యా కొంచం పక్కకు జరగండి మా కష్టం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరమ్మకు చెబికుంటే పరిష్కారం అయితది అని వందల మందిని దాటుకుంటూ రావడాన్ని చూసి అందరు ఆశ్చర్యానికి గురైయ్యారు. బుధవారం నంద్యాల నూనెపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో రెండు ఎకరాలు మార్కెట్ యార్డు భూమిలో 30 ఏళ్ల లీజు పద్ధతిలో తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా నూతన కార్యాలయ నిర్మాణంకు రాష్ట్ర మంత్రులు బి. సి. జనార్ధన్ రెడ్డి, ఎన్ ఎం డి ఫరూక్, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు బుడ్డా. రాజశేఖరరెడ్డి, గిత్తా. జయసూర్య లతో పాటు అనేక మంది టీడీపీ ప్రముఖులు పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన మహిళలు, ఇతరులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి తమ సమస్యలను వినతి పత్రం రూపంలో ఇచ్చేందుకు పోటీ పడ్డారు. టీడీపీ జిల్లా కార్యాలయం భూమి పూజలో పాల్గొన్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ అందరం ఐక్యంగా జిల్లా కేంద్రంలో పార్టీ ఆఫీస్ నిర్మాణంలో భాగస్వాములు కావడం ఆనందంగా ఉందని, నిర్మాణం త్వరగా పూర్తి చేసుకొని టీడీపీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. అర్జీదారులు అధికంగా తన కోసం రావడంతో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అక్కడే ప్రజా ధర్బార్ నిర్వహించి ఓపికగా అందరి వినతి పత్రాలు తీసుకొని, అక్కడి నుంచే సంబందిత అధికారులకు ఫోన్ ద్వారా భాధితుల సమస్యలు వివరించి కొన్ని అక్కడికక్కడే పరిష్కారం చూపారు. తోచుకోవద్దు మీ అందరికి సమయం ఇస్తా, మీ సమస్యలకు పరిష్కారం ప్రభుత్వం ద్వారా చూపిస్తా అన్నారు. ఎండలో



వికలాంగురాలిని మోసుకొని వచ్చిన తల్లి వద్దకే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వచ్చి సమస్య విని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి సదరన్ క్యాంపు డ్యూటీ డాక్టర్ కు ఫోన్ చేసి వికలాంగులను తిప్పుకోవద్దు, ఈమెను మీ దగ్గరకు ఇప్పుడే పంపుతున్నా వారి సమస్య పరిష్కరించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

# సంచార, దళిత, పీడిత కులాల పిల్లల చదువే టీడీపీ ప్రభుత్వ లక్ష్యం

**నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

సంచార, దళిత, పీడిత కులాల పిల్లల చదువే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లక్ష్యమని, బేడ బుడగ జంగం కులానికి తెలుగుదేశం పార్టీ ద్వారానే న్యాయం జరుగుతుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. బుధవారం నంద్యాల వై ఎస్ ఆర్ నగర్ లోని బేడ బుడగ విద్యార్థుల వసతి గృహంలో విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతి కార్యక్రమంలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తూర్పాటి మనోహర్ ను తాను చిన్నప్పటి నుంచి చూస్తున్న, తన కులం బాగుకోసం నిరంతరం పనిచేస్తున్నాడని అభినందించారు. పిల్లల భవిష్యత్ కోసం మనోహర్ లాంటి వారు అవసరం అన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బేడ బుడగ జంగం ఎస్ సి రిజర్వేషన్ కోసం అసెంబ్లీలో రెండు సార్లు ఏకగ్రీవంగా తీర్మానం చేసి పార్లమెంట్ కు పంపారని, తాను బేడ బుడగ జంగం ఎస్ సి రిజర్వేషన్ కోసం రెండు సార్లు పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లానని, టీడీపీ మీకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భరోసా ఇచ్చారు. బిక్షాటనతో సంచార జాతి బిడ్డల చదువుకు దూరంగా ఉంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి రాష్ట్రంలోనే మొట్ట మొదటగా ప్రత్యేకంగా బుడగ జంగాల అర్బన్ రెసిడెన్సీ వసతి నంద్యాలలో ప్రభుత్వ ఏర్పాటు మంచి పరిణామం అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు తూర్పాటి మనోహర్ మాట్లాడుతూ పార్లమెంట్ లో బేడ బుడగ జంగం కులానికి ఎస్ సి రిజర్వేషన్ కోసం కృషి చేయాలని, నంద్యాల వసతి గృహంకు ప్రభుత్వం స్థలం కేటాయించి శాశ్వత భవనాలు ఏర్పాటు చేయాలని, అర్బన్ రెసిడెన్సీయల్ వసతిని అర్బన్ పదం కాకుండా రెసిడెన్సీయల్ గా మార్పుకు చర్యలు




తీసుకువాలని, విద్యార్థులకు మినరల్ వాటర్ ప్లాంట్ మంజూరు చేయాలని కోరగా వెంటనే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబ్దరి స్పందించి జిల్లా కలెక్టర్ ద్వారా 40 సెంట్ల ప్రభుత్వ స్థలం వసతి గృహంకు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని, ఎంపీ నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్ మంజూరు చేస్తున్నామని, బిక్షాటన మాని ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అవరోధించాలని, ఇక్కడ చదివి ఇటీవల 10 వ తరగతి పరీక్షల్లో 450 మార్కులు సాధించిన విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకోవాలని, మీకు ఏ సమస్య వచ్చినా తనను సంప్రదించాలని టీచర్స్, విద్యార్థులను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ఎంపీ, డి ఈ ఓ జనార్దన్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష ప్రాజెక్టు కో - ఆర్డినేటర్ నిత్యానందరాజులు, కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, ఆప్కాబ్ రాష్ట్ర మాజీ చైర్మన్ బి ఎస్ నవీన్ కుమార్, బేడ బుడగ జంగం రాష్ట్ర అధికార ప్రతినిధి తాటికొండ బుగ్గరాముడు, ఎస్ సి, ఎస్ టి మానిటరింగ్ కమిటీ సభ్యురాలు ఎరుకల రాజేశ్వరమ్మ, హాస్టల్ నిర్వాహకులు గడ్డం సుబ్బారాయుడు. జమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఎల్ఆర్ఎస్( లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) మేళా -కమిషనర్ చల్లా ఓబులేసు

**రెండు రోజుల పాటు కౌన్సిల్ హాల్లో నిర్వహణ**

**ఫీజు చెల్లింపు, పత్రాల సమర్పణతో వెంటనే అప్రూవల్ ప్రొసీడింగ్స్**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణకు సంబంధించి లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) కు ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారు ప్రక్రియ పూర్తి చేసుకునేందుకు కర్నూలు నగరపాలక సంస్థ ప్రత్యేకంగా "ఎల్ఆర్ఎస్ మేళా"ను నిర్వహిస్తున్నట్లు కమిషనర్ చల్లా ఓబులేసు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకొని ఫీ-ఇంటిమేషన్ ఉన్న దరఖాస్తుదారులు ఫీజు చెల్లించిన వెంటనే అప్రూవల్ ప్రొసీడింగ్స్ పొందవచ్చని, షార్ట్‌ఫాల్ ఉన్న వారు అవసరమైన పత్రాలు సమర్పించి, ఫీజు చెల్లించిన వెంటనే అప్రూవల్ ప్రొసీడింగ్స్ పొందవచ్చని పేర్కొన్నారు.ఈ మేళాకు పట్టణ ప్రణాళిక అధికార యంత్రాంగం, ప్లానింగ్ కార్యదర్శులు, ఎల్‌టిపిలు హాజరవుతున్నారు. గురు, శు క్రవారల్లో రెండు రోజుల పాటు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో గురు, శుక్రవారాల్లో ఉదయం 9:00 గంటల



నుండి సాయంత్రం 6:00 గంటల వరకు మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఎల్ఆర్ఎస్ దరఖాస్తు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు.

# సమస్యలపై సకాలంలో స్పందించండి







**డి ఎల్ డి ఓ అన్వరా బేగం**

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 6 :**

ప్రజా సమస్యలకు సంబంధించి ఫిర్యాదులు వచ్చినప్పుడు సంబంధిత అధికారులు స్పందించి వాటి పరిష్కార మార్గాలకు కృషి చేయాలని ఆత్మకూరు డివిజనల్ డెవలప్మెంట్ అధికారిణి అన్వరా బేగం సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం బండి ఆత్మకూరులో స్వచ్ఛ పదం కార్యక్రమం కింద జరుగుతున్న పారిశుద్ధ్య పనులను డిఎల్డిఓ అన్వరా బేగం పరిశీలించారు. సచివాలయం టు ను సందర్శించి, సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ను, మినిట్స్ రిజిస్టర్ ను, తనిఖీ చేశారు. మూగజీవాల కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన నీటి తొట్టెను ఆమె పరిశీలించారు. డంపింగ్ యార్డ్ ను సందర్శించి ఎరువుల తయారీ విషయంపై పంచాయతీ కార్యదర్శి అక్బర్ తో అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సచివాలయం వన్ ను కూడా డి ఎల్ డి ఓ ఆకస్మికంగా సందర్శించారు. పెండింగ్ కామెడీ సర్వే, ఓటర్ మ్యాపింగ్ పై సిబ్బందికి పలు సూచనలను చేశారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో డీఎల్డీవో మాట్లాడారు. దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో పారిశుద్ధ్య పనుల నిర్వహణ, ప్రజా సమస్యల పరిష్కారంలో సిబ్బంది చొరవ చూపాలని ఆదేశించారు. గ్రామాలలో వీధిలైట్ల నిర్వహణ విషయంలో జూనియర్ లైన్మెన్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, వెంటనే వారికి నోటీసులు ఇవ్వాలని డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తమును ఆమె ఆదేశించారు. ఒక డివిజన్ స్థాయి అధికారి బండి ఆత్మకూరులోని సచివాలయాలను సందర్శించినప్పటికీ, సంబంధిత ఎంపీడీవో ఈ ప్రాంతం వైపు రాకపోవడం చర్చనీయాంశమైంది. ఈ కార్యక్రమంలో జిఎస్డబ్ల్యు డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళి, సచివాలయ సిబ్బంది, శ్రీ దివ్య, జ్యోత్స్న, చైతన్య, సునీల్, ఏఎన్ఎం పుష్పావతమ్మ, టిడిపి గ్రామ అధ్యక్షుడు బైరెడ్డి లక్ష్మిరెడ్డి, జాకిర్ ఖాన్ అంజాత్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ సన్నిధానంలో పొంగు పాలయాగం





**దొర్నిపాడు మే 6 పల్లె వెలుగు న్యూస్**

గంగాభవాని దేవి సన్నిధానంలో బుధవారం యాదవ సోదరులు అమ్మవారికి పొంగుపాలయాగం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు, మంగళవారం రాత్రి గణాధిపతి చౌడేశ్వరి దేవి జ్యోతుల కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు, పెద్దల సహకారంతో జ్యోతులను తలపై ఉంచుకొని నృత్యాలు చేస్తూఘనంగా నిర్వహించారు గురువారం తిరుణాల ఉత్సవాల ముగింపు రోజున మహంకాళి అంకాలమ్మ దేవికి బోనాలు సాయంత్రం మూడు గంటల నుండి సిరిమానోత్స కార్యక్రమాలు ఉంటాయని కమిటీ సభ్యులు తెలిపారు.

# బండి ఆత్మకూరులో దేవాలయ భూములు వేలం

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 6 :**



బండి ఆత్మకూరు లో బుధవారం ఒక సంవత్సరం కౌలు నిమిత్తమై దేవాలయ భూములకు దేవాలయ శాఖ వేలం పాటలను నిర్వహించింది. గ్రామంలోని శ్రీ లక్ష్మీ జనార్ధన, ఆంజనేయ స్వామి దేవస్థానములకు సంబంధించిన 37.14 ఎకరాల భూములకు వేలంపాటలను నిర్వహించారు. గత సంవత్సరం నిర్వహించిన వేలం పాటలలో 8 లక్షల 4 వేల రూపాయల ఆదాయం వచ్చింది. బుధవారం నిర్వహించిన వేలం పాటలలో తొమ్మిది లక్షల 19వేల రూపాయలు రావడం జరిగింది. మొత్తం మీద గత ఏడాది కంటే ఈ సంవత్సరం లక్ష 15 వేల రూపాయల ఆదాయం లభించింది. దేవస్థానం కార్యనిర్వాహణాధికారి నాగప్రసాద్, చైర్మన్ ఇటుకల వెంకటరామిరెడ్డి, నందిపాటి నరసింహారెడ్డి, బైరెడ్డి లక్ష్మిరెడ్డి, ఆలయ అర్చకులు వడ్ల రాఘవాచారి గ్రామ పెద్దలు రైతులు ఈ వేలం పాటల్లో పాల్గొన్నారు.

# అనధికార చెరువు నిర్మాణంపై చర్యలు

**పరవాడ : పల్లె వెలుగు మే 6 :**



విశాఖ ఫార్మా సిటీ వద్ద ఏలేరు కాలవను ఆనుకొని అనధికార చెరువు నిర్మాణాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. విశాఖ ఫార్మాసిటీ లిమిటెడ్ (రాంకీ) యాజమాన్యం చేస్తున్న బరితెగింపు చర్యలను తీవ్రంగా ఖండించారు. అక్రమంగా నిర్మాణం చేస్తున్న చెరువును గనిశెట్టి సత్యనారాయణతో కలిసి బుధవారం కోటేశ్వరరావు పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, అనధికారికంగా గ్రీన్ బెల్ట్‌ను తొలగించి, ఫార్మా వ్యర్థ జలాల పాండ్లు నిర్మిస్తున్నా ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ లేదని తెలిపారు. ఇది అత్యంత ప్రమాదకరంగా నిర్మిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు పరిశీలించి ఆ నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం నిర్మిస్తున్న పాండ్‌కు సుమారు 100 మీటర్ల దూరంలో ఉన్న ఏలేరు కాలువ ద్వారా ప్రవహిస్తున్న గోదావరి నీరు కాలుష్యానికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. దీనివల్ల విశాఖ నగర, స్టీల్‌ప్లాంట్ ప్రజలు తీవ్రమైన జబ్బులకు గురయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. తాడి గ్రామానికి సమీపంలో రహదారి పక్కనే గ్రీన్ బెల్టు ఏరియాలో అక్రమంగా నిర్మిస్తున్నా ఎందుకు ఆపడం లేదో అధికారుల సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పర్యావరణ నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న చెరువును వెంటనే నిలిపివేయాలని, బాధ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోటేశ్వరరావు, గనిశెట్టి డిమాండ్ చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు.

## గుంటకల్ మార్కాపురం రోడ్ మధ్య నూతన రైలు సేవ ప్రారంభం

**నంద్యాల రూరల్. మే 06 (పల్లె వెలుగు ) :**




పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ శబరి సూచనల మేరకు ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో గుంటకల్ నంద్యాల మార్కాపురం రోడ్ మధ్య నూతన రైలు సేవను ప్రారంభిస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.ట్రైన్ నెం. 57407/57408 గుంటకల్ మార్కాపురం రోడ్ గుంటకల్ నూతన రైలు సేవ ప్రారంభోత్సవ కార్యక్రమం 12 మే 2026న మధ్యాహ్నం 3:30 గంటలకు నంద్యాల రైల్వే స్టేషన్‌లో ఘనంగా నిర్వహించబడనుంది.ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గౌరవ మంత్రి ఎన్. మహమ్మద్ ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరై రైలును ప్రారంభించనున్నారు. నంద్యాల పార్లమెంట్ సభ్యులు డా. బైరెడ్డి శబరి ప్రత్యేక అతిథిగా పాల్గొననున్నారు. ఇతర ప్రజాప్రతినిధులు, రైల్వే అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు.ఈ నూతన రైలు సేవ ప్రారంభంతో గుంటకల్,నంద్యాల,మార్కాపురం ప్రాంతాల మధ్య ప్రయాణ సౌకర్యాలు మరింత మెరుగుపడటంతో పాటు ప్రజలకు,వ్యాపార వర్గాలకు, విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలగనుంది.

## అందరూ అన్నదమ్ముల కలిస్తేనే తిరునాల



**దొర్నిపాడు మే 6 పల్లె వెలుగు న్యూస్**

బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న వైసిపి కర్నూల్ పార్లమెంట్ పరిశీలకులు గంగుల ప్రభాకర్రెడ్డి అంకాలమ్మ, చౌడేశ్వరిదేవికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న గంగుల ప్రభాకర్రెడ్డి అందరూ అన్నదమ్ముల కలిసికట్టుగా ఉండి నిర్వహిస్తే తిరునాల సంబరంగా సాగుతుందని వైసిపి మాజీ ఎమ్మెల్సీ, కర్నూల్ పార్లమెంట్ పరిశీలకులు గంగుల ప్రభాకర్రెడ్డి అన్నారు. దొర్నిపాడులో జరుతున్న చౌడేశ్వరిదేవి తిరునాలను పురస్కరించుకోని ఆయన బుధవారం వైఎస్సార్సీపీ కార్యకర్తల ఆహ్వానం మేరకు హాజరయ్యారు. అంకాలమ్మ, చౌడేశ్వరిదేవి, గంగమ్మలకు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం రెండవ క్యాటగిరీకి చెందిన బండలాగుడు పోటీలను ఆయన ప్రారంభించారు. నగదు బహుమతి కోసం ఆయన గ్రామ పెద్దలకు రూ.1.70లక్షల నగదును విరాళంగా అందజేశారు. అందరూ కలిసి తిరునాలను నిర్వహిస్తుంటే సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, నాయకులు బత్తుల నాగేశ్వరావు. భూమా చెంచిరెడ్డి, సిద్ధి నారాయణ, బత్తుల రాజు, కాకనూరు ప్రతాప్ రెడ్డి, మనోహర్రెడ్డి. లక్ష్మిరెడ్డి, మోహన్ నాయుడు,నాగరాజు, విష్ణువర్ధన్ రెడ్డి, కూలురు నరసింహారెడ్డి, యాదవాడ నరసింహారెడ్డి, గంగుల రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాయితీపై వ్యవసాయ పనిముట్లు: దరఖాస్తుల ఆహ్వానం

**పల్లె వెలుగు -ప్యాపిలి**

వ్యవసాయ యాంత్రీకరణను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఆధునిక వ్యవసాయ పరికరాలను రాయితీపై పొందేందుకు రైతులు దరఖాస్తు చేసుకోవాలని ప్యాపిలి మండల వ్యవసాయ అధికారి ఎఓరాజేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డోన్ నియోజకవర్గ పరిధిలోని అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.మే 5వ తేదీ నుండి మే 19వ తేదీ వరకు.వెబ్‌సైట్: లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చరల్ మెకనైజేషన్ అందుబాటులో ఉన్న పరికరాలు: ట్రాక్టర్లు, మినీ ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, బేలర్లు, తైవాన్ స్ప్రేయర్లు, రోటోవేటర్లు, పవర్ వీడర్లు, పవర్ టిల్లర్లు, ట్రాక్టర్ దుక్క దమ్ము సెట్లు వంటి వివిధ రకాల పనిముట్లు రాయితీపై లభించనున్నాయి. రైతుల వర్గీకరణను బట్టి సబ్సిడీ ఈ విధంగా ఉంటుందని 50% సబ్సిడీ చిన్న, సన్నకారు రైతులు, మహిళా రైతులు ఎస్సీ, ఎస్టీ రైతులకు 40% సబ్సిడీ: ఇతర రైతులకు. వ్యవసాయ భూమి ఆర్వోఆర్ కలిగి ఉన్న రైతులు మాత్రమే దరఖాస్తుకు అర్హులు.గత ఏడాది (2024-25) రాయితీపై పరికరాలు పొందిన కుటుంబ సభ్యులు దరఖాస్తుకు అనర్హులు. దరఖాస్తు చేసుకున్న వారి నుండి లాటరీ పద్ధతి ద్వారా జాయింట్ కలెక్టర్ సమక్షంలో పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. ఆసక్తి గల రైతులు మరిన్ని వివరాల కోసం తమ పరిధిలోని స్థానిక రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని ఏఓ రాజేష్ సూచించారు.

# భూమిపై సర్వ హక్కులు రెవిన్యూ శాఖవే

**డి డబ్ల్యు ఆర్ ఓ శంకర రెడ్డి**

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 6 :**



భూములపై సర్వహక్కులు రెవెన్యూ శాఖవేనని జిల్లా నీటి వనరుల శాఖ అధికారి శంకర్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం గ్రామంలోని కొత్తచెరువును శంకర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా చెరువు పరిసరాలను శంకర్ రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించారు. చెరువు ఆక్రమణలకు గురైన విషయాన్ని ఆయన గుర్తించారు. చెరువు విస్తీర్ణం దాదాపు 32 ఎకరాలు ఉండగా, అందులో 22 ఎకరాలు ఆక్రమణలకు గురి అయిన విషయం అధికారుల దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో గత ఏడాది జనవరి నెలలో మైనర్ ఇరిగేషన్ శాఖకు చెందిన అధికారులు ఆక్రమణదారులకు నోటీసులు ఇవ్వడం జరిగింది. నోటీసులు ఇచ్చిన స్వల్ప వ్యవధిలోనే ఆక్రమణదారులు స్వచ్ఛందంగా ఆక్రమణల నుండి తొలగిపోవాలని లేనిపక్షంలో శాఖపరంగా చర్యలు తీసుకుంటామని అధికారులు అప్పట్లో హెచ్చరించారు. ఆక్రమణలు తొలగిపోతే భవిష్యత్తులో చెరువులో సాగునీరు పుష్కలంగా ఉండటం తోపాటు తమ పొలాలకు పుష్కలంగా నీరు లభిస్తుందని రైతులు భావించారు. దీనికి తోడు చెరువులకు సంబంధించిన డిస్ట్రిబ్యూటరీలను, కాలువలో పనులు చేపట్టడం జరుగుతుందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అప్పట్లోనే ప్రకటించడం జరిగింది. ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చి ఐదు నెలల కాలం గడిచినప్పటికీ వారిలో ఎలాంటి చలనం కలగలేదు. ఈ నేపథ్యంలో జిల్లా నీటి వనరుల శాఖ ఎస్ ఇ కొత్తచెరువును సందర్శించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూములపై సర్వహక్కులు రెవిన్యూ శాఖకే ఉంటాయని, మైనర్ ఇరిగేషన్ శాఖ ఆక్రమణదారులకు ఇచ్చిన నోటీసులు చెల్లవని అభిప్రాయపడ్డారు. ఈ విషయంపై సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారితో మాట్లాడి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ ఇ శంకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గాయత్రి, అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ వసుధారెడ్డి, మైనర్ ఇరిగేషన్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ అర్జున్ సింగ్ గ్రామ రెవిన్యూ అధికారి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలో ఘనంగా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయ భూమి పూజ









**పాల్గొన్న మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి, ఎంపీ బైరెడ్డి శబరి మరియు ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, గీతా జయసూర్య.**

**పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండేలా శాశ్వత భవన నిర్మాణం.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల జిల్లా కేంద్రంలో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) బలోపేతానికి మరో కీలక అడుగు పడింది. నంద్యాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ సమీప ప్రాంగణంలో పార్టీ జిల్లా కార్యాలయ నిర్మాణానికి బుధవారం మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి , నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గీతా జయసూర్య, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తదితరులు పాల్గొని శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి, పునాది రాయి వేశారు.

అనంతరం సర్వమత ప్రార్థనను నిర్వహించారు.. ఈ ప్రార్థన లో పాల్గొన్న ముస్లిం, క్రిస్టియన్ ,హిందూ మత పెద్దలకు నూతన వస్త్రాలు మంత్రులు , ఎమ్మెల్యేలు అందజేశారు ఈ సందర్భంగా మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి మరియు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఏర్పడినప్పటి నుండి పార్టీకి ఒక శాశ్వత భవనం లేని లోటు స్పష్టంగా కనిపిస్తోందని . ఈ నూతన కార్యాలయ నిర్మాణంతో ఆ లోటు తీరపోతుందన్నారు. పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఇది ఒక వేదికగా నిలుస్తుందని . ఇకపై పార్టీకి సంబంధించిన అన్ని రాజకీయ కార్యకలాపాలు, సమీక్షా సమావేశాలు మరియు ప్రజల సమస్యల పరిష్కార వేదికగా ఈ భవనం సేవలందిస్తుందని తెలిపారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల కార్యకర్తలకు సమన్వయ కేంద్రంగా ఈ కార్యాలయం పనిచేస్తుందని అన్నారు . అత్యాధునిక వసతులతో కూడిన ఈ భవనాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ భూమి పూజ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు ధర్మవరం సుబ్బారెడ్డి, పార్వతమ్మ, విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి, టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, డైరెక్టర్లు తులసి రెడ్డి, మునియార్ ఖలీల్, ఉప్పరి సురేష్ కుమార్, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, సెంట్రల్ ఫుడ్ కమిటీ మెంబర్ విశ్వనాథరెడ్డి మరియు స్థానిక పార్టీ నాయకులు, మార్కెట్ కమిటీ ప్రతినిధులు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా 'ఆవాజ్' ఉపాధ్యక్షుడిగా రసూల్ ఎన్నిక: డోన్ ముస్లిం మైనార్టీల హర్షం

**పల్లె వెలుగు -ప్యాపీలి**



ముస్లిం మైనార్టీల సమస్యలపై నిరంతరం గళమెత్తే ఉద్యమనేత,ప్యాపీలి మండలం జలదుర్గం గ్రామానికి చెందిన రసూల్ నంద్యాల జిల్లా ఆవాజ్ కమిటీ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ముస్లింల సంక్షేమం కోసం ఆయన సాగిస్తున్న పోరాటాలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు ఆవాజ్ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ముస్లిం రిజర్వేషన్ల సాధనలో కీలక పాత్ర ముస్లిం మైనార్టీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ రసూల్ గతంలో వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాంలో అనేక పోరాటాలు చేశారు. డోన్ నియోజకవర్గంలో ముస్లింల హక్కుల కోసం నిరాహార దీక్షలు చేపట్టి, రాష్ట్రంలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు దక్కేలా చేయడంలో కీలక పాత్ర పోషించిన తొలి వ్యక్తిగా రసూల్ గుర్తింపు పొందారు. అన్యాయాలపై రాజీలేని పోరాటం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సి ఏ ఏ,ఎన్ ఆర్ సి వంటి ముస్లిం వ్యతిరేక బిల్లులకు వ్యతిరేకంగా రసూల్ నిరంతరం నిరసనలు వ్యక్తం చేస్తూ వచ్చారు. వీటితో పాటు పలు సామాజిక అంశాలపై ఆయన గళం విప్పారు. మౌజన్, ఇమామ్లకు గౌరవ వేతనాలు అందించాలని, మైనార్టీ రుణాలు తక్షణమే మంజూరు చేయాలని దుల్హన్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేస్తూ వచ్చారు. హిజాబ్ వివాదం, లౌడ్ స్పీకర్ల అంశం, ఆహారపు అలవాట్లపై ఆంక్షలు, లవ్ జిహాద్, ఘర్ వాపసి, గోరక్షకుల పేరిట మైనార్టీలపై జరుగుతున్న దాడులను రసూల్ ఎప్పటికప్పుడు తీవ్రంగా ఖండిస్తూ, బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిలదీశారు. నిరంతరం ప్రజా క్షేత్రంలో ఉంటూ మైనార్టీల హక్కుల కోసం పోరాడుతున్న రసూల్, ఇప్పుడు జిల్లా స్థాయిలో ఉపాధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల డోన్ నియోజకవర్గ ముస్లిం సోదరులు ఆవాజ్ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రసూల్ నాయకత్వంలో మైనార్టీల సమస్యలకు మరింత పరిష్కారం లభిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# సంచార, దళిత, పీడిత కులాల పిల్లల చదువే టీడీపీ ప్రభుత్వ లక్ష్యం



నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

సంచార, దళిత, పీడిత కులాల పిల్లల చదువే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లక్ష్యమని, బేడ బుడగ జంగం కులానికి తెలుగుదేశం పార్టీ ద్వారానే న్యాయం జరుగుతుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. బుధవారం నంద్యాల పట్టణం వై.యస్.ఆర్ నగర్ లోని బేడా బుడజంగాల విద్యార్థుల వసతి గృహంలో విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతి కార్యక్రమంలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తూర్పాటి మనోహర్ ను తాను చిన్నప్పటి నుంచి చూస్తున్న, తన కులం బాగుకోసం నిరంతరం పనిచేస్తున్నాడని అభినందించారు. పిల్లల భవిష్యత్ కోసం మనోహర్ లాంటి వారు అవసరం అన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బేడ బుడగ జంగం ఎస్ సి రిజర్వేషన్ కోసం అసెంబ్లీలో రెండు సార్లు ఏకగ్రీవంగా తీర్మానం చేసి పార్లమెంట్ కు పంపారని, తాను బేడ బుడగ జంగం ఎస్ సి రిజర్వేషన్ కోసం రెండు సార్లు పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లానని, టీడీపీ మీకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భరోసా ఇచ్చారు. బిక్షాటనతో సంచార జాతి బిడ్డల చదువుకు దూరంగా ఉంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి రాష్ట్రంలోనే మొట్ట మొదటగా ప్రత్యేకంగా బుడగ జంగాల అర్బన్ రెసిడెన్సీ వసతి నంద్యాలలో ప్రభుత్వ ఏర్పాటు మంచి పరిణామం అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు తూర్పాటి మనోహర్ మాట్లాడుతూ పార్లమెంట్ లో బేడ బుడగ జంగం కులానికి ఎస్ సి రిజర్వేషన్ కోసం కృషి చేయాలని, నంద్యాల వసతి గృహంకు ప్రభుత్వం స్థలం కేటాయించి శాశ్వత భవనాలు ఏర్పాటు చేయాలని, అర్బన్ రెసిడెన్సీయల్ వసతిని అర్బన్ పదం కాకుండా రెసిడెన్సీయల్ గా మార్పుకు చర్యలు తీసుకువాలని, విద్యార్థులకు మినరల్ వాటర్ ఫ్లాంట్ మంజూరు చేయాలని కోరగా వెంటనే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబ్దరి స్పందించి జిల్లా కలెక్టర్ ద్వారా 40 సెంట్ల ప్రభుత్వ స్థలం వసతి గృహంకు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని, ఎంపీ నిధులతో మినరల్ వాటర్ ఫ్లాంట్ మంజూరు చేస్తున్నామని, బిక్షాటన మాని ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అవరోధించాలని, ఇక్కడ చదివి ఇటీవల 10 వ తరగతి పరీక్షల్లో 450 మార్కులు సాధించిన విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకోవాలని, మీకు ఏ సమస్య వచ్చినా తనను సంప్రదించాలని టీచర్స్, విద్యార్థులను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ఎంపీ, డి ఈ ఓ జనార్దన్ రెడ్డి చేతుల





మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష ప్రాజెక్టు కో - ఆర్డినేటర్ నిత్యానందరాజులు, కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాధ్ రెడ్డి, ఆప్కాబ్ రాష్ట్ర మాజీ చైర్మన్ బి ఎస్ నవీన్ కుమార్, 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ టీడీపీ ఇంచార్జి మరియు బేడా బుడగజంగాల రాష్ట్ర అధికార ప్రతినిధి తాటికొండ బుగ్గరాముడు, ఎస్ సి, ఎస్ టి మానిటరింగ్ కమిటీ సభ్యురాలు ఎరుకల రాజేశ్వరమ్మ, హాస్టల్ నిర్వాహకులు గడ్డం సుబ్బారాయుడు. జమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

సీఐ కిరణ్ కుమార్ రెడ్డి..



పాణ్యం మార్చి 6 పల్లె వెలుగు :

మహిళల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు పాణ్యం సిఐ కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని పొదుపు భవనం కార్యాలయంలో పొదుపు సంఘం మహిళా సభ్యులకు మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మహిళలకు భద్రతగా పోలీస్ శాఖ ఉంటుందని తెలిపారు. సమాజంలో ఎలాంటి ఇబ్బందులు కలిగిన మహిళలకు రక్షణగా పోలీసులు ఉంటారని తెలిపారు. శక్తి యాప్, సైబర్ నేరాలు , రోడ్డు భద్రత, గృహ హింస, పోక్సో, ఇతర చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ వేసవి సెలవుల నేపథ్యంలో విద్యార్థుల తల్లితండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు. చెరువులు, నదుల్లో స్నానాలకు వెళ్లకుండా చూడాలన్నారు. విద్య ద్వారానే ఉన్నత స్థాయికి ఎదగుతామని తెలిపారు. బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలు జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ప్రసాద్, పొదుపు సంఘం మహిళా సభ్యులు. పాల్గొన్నారు.

# అనాధలు, వృద్ధులు, వికలాంగులకు నిత్యవసర సరుకుల పంపిణీ





హోళగుంద పల్లె వెలుగు మే 06

హోళగుంద మండలంలో 52వ నెల సేవా కార్యక్రమంగా స్వామి వివేకానంద ట్రస్ట్ ఆదోని మరియు భారత్ యూత్ అసోసియేషన్ హోళగుంద వారి ఆధ్వర్యంలో అనాధ వృద్ధ మహిళలు, వికలాంగులకు నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబమైన హోటల్ ఈరన్న, ఎర్రమ్మ దంపతులకు, మార్లమడికి గ్రామానికి చెందిన వృద్ధురాలు రాధమ్మకు, అలాగే గ్రామానికి సేవలందిస్తున్న గుర్కా నిరుపేద కుటుంబానికి సరుకులు పంపిణీ చేశారు. అలాగే అర్హులైన నిరుపేద వికలాంగులను గుర్తించి వారికి సహాయక కార్యక్రమాలు నిర్వహించడం కొనసాగుతోంది. ప్రతి నెల ప్రజల సహకారంతో ఈ నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సేవా కార్యక్రమం ద్వారా అవసరమైన వారికి తోడ్పాటు అందించడం తమ లక్ష్యమని వారు పేర్కొన్నారు.

# పుట్టుపల్లి దళితుల సాగు భూములకు అటవీ శాఖ ఆటంకాలు తొలగించాలి



32 ఏళ్లుగా సాగులో ఉన్నా పట్టాలు ఇవ్వకుండా వేధింపులు అన్యాయం. డిఆర్ఓ రాము నాయక్ కు సిపిఐ ఆధ్వర్యంలో బాధితుల విన్నపం .



పల్లె వెలుగు నంద్యాల రూరల్.

మహానంది మండలం బుక్కాపురం పంచాయతీ పరిధిలోని పుట్టుపల్లి మజరా గ్రామానికి చెందిన 32 దళిత కుటుంబాలు దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూములపై అటవీ శాఖ అధికారులు సాగిస్తున్న వేధింపులను వెంటనే నిలువరించాలని, వారికి తక్షణమే పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు డిమాండ్ చేశారు. బుధవారం నాడు జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ ను కలిసి పుట్టుపల్లి గ్రామ బాధితులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రంగా నాయుడు మాట్లాడుతూ పుట్టుపల్లికి చెందిన 32 పేద దళిత కుటుంబాలు గత 32 సంవత్సరాలుగా కృష్ణనంది దేవస్థానం సమీపంలోని తెలుగు గంగ ప్రధాన కాలువ వద్ద గల సర్వే నెంబర్లు 681, 797, 798, 799, 800, 809, 810 లలో ఉన్న సుమారు 87.31 ఎకరాల బంజరు భూమిని సాగు చేసుకుంటున్నారన్నారు. 1992 నుండి ఆ భూమిలో అరటి పంట పండించుకుంటూ జీవనం సాగిస్తున్నారని, ఆ భూమి తప్ప వారికి మరో జీవనాధారం లేదని వివరించారు. ఈ భూమిపై గతంలోనే అనేక అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయని, 24.10.1995న అప్పటి మహానంది తహశీల్దారు (ఆర్.సి.బి/826/95) ఈ భూమిని పేద దళితులకు రైతువారీ పట్టాలుగా ఇవ్వవచ్చని జిల్లా కలెక్టరుకు నివేదిక ఇచ్చారని గుర్తు చేశారు. అలాగే 22.02.1996న నంద్యాల సబ్ కలెక్టరు (ఆర్.సి.బి./2760/95) ఈ భూమిని జె.ఎఫ్.యం. పథకం కింద దళితులకు కేటాయించాలని డివిజనల్ ఫారెస్ట్ అధికారిని ఆదేశించారని తెలిపారు. అనంతరం 25.11.1997న వి.ఎ.ఓ, పోలీసులు, ఫారెస్టు అధికారులు సంయుక్తంగా నిర్వహించిన పంచనామాలో.. ఈ భూమి రెవెన్యూ రికార్డుల ప్రకారం 'రెవెన్యూ భూమి' గానే ఉన్నట్లు, జి.ఓ.యం.యస్. నెం. 278 ప్రకారం ఫారెస్టు శాఖకు బదిలీ అయినట్లు ఎటువంటి రికార్డులు లేవని స్పష్టంగా పేర్కొన్నారని నాయకులు వివరించారు. అప్పట్లో అనంతపురం శాసనసభ్యులు కె. రామకృష్ణ గారు సైతం 18.09.1997న అప్పటి రెవెన్యూ శాఖా మంత్రి దేవేందర్ గౌడ్ కు ఈ సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారన్నారు. దళితులపై అటవీ శాఖ బనాయించిన అక్రమ కేసులను (సి.సి.నెం. 253/98) నంద్యాల జె.యం.ఎఫ్.సి. కోర్టు 23.01.2002న కొట్టివేస్తూ తీర్పునిచ్చిందని, అలాగే 16.10.2008న మరో కేసులో (సి.సి.నెం. 537) కూడా దళితులకు అనుకూలంగా తీర్పు వచ్చిందని పేర్కొన్నారు. ఇన్ని ఆధారాలు ఉన్నప్పటికీ, గత మే 4వ తేదీన ఫారెస్టు అధికారులు గ్రామంలో దండోరా వేయించి, అరటి పంటను ధ్వంసం చేస్తామని, పొలాలను ఖాళీ చేయాలని బెదిరించడం దారుణమన్నారు. అధికారుల దుందుడుకు చర్యలతో పేదలు భయాందోళనలకు గురవుతున్నారని, వెంటనే ప్రభుత్వం స్పందించి 87.31 ఎకరాల భూమిని సర్వే చేయించి శాశ్వత పట్టాలు ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్, సిపిఐ మండల కార్యదర్శి ఆర్. సామేలు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. సోమన్న, సిపిఐ సీనియర్ నాయకులు బి. సంజీవులు, పుట్టుపల్లి గ్రామ దళిత బాధితులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకకు హాజరైన బుసినే చంద్రశేఖర్



**హోళగుంద పల్లె వెలుగు మే 06**

హోళగుంద మండలం గజ్జహల్లి గ్రామంలో కురి వెంకటేష్ కుమారుడి వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి తనయుడు, రాష్ట్ర యువజన విభాగం సెక్రటరీ బుసినే చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం ఆనందంగా, సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, బివిఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ లారీ రూపంలో మృత్యువు: లారీ కిందపడి యువకుడు దుర్మరణం

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



తండ్రిని ఆసుపత్రి వద్ద దింపి తిరిగి ఇంటికి వస్తున్న ఓ యువకుడిని మున్సిపల్ చెత్త లారీ బలితీసుకున్న విషాద సంఘటన కర్నూలు నగరంలో చోటు చేసుకుంది. అతివేగంగా వచ్చిన లారీ బైకును ఢీకొనడంతో చక్రాల కింద పడి యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన వివరాలు: స్థానిక బుధవారపేట నివాసి బంగి రంగస్వామి కుమారుడు బంగి బద్రీనాథ్ (28) డిగ్రీ వరకు చదువుకుని ప్రస్తుతం ఖాళీగా ఉంటున్నాడు. బుధవారం ఉదయం తన బైకుపై తండ్రిని కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వద్ద దించి తిరిగి ఇంటికి బయలుదేరాడు. ఉదయం సుమారు 9:30 గంటల సమయంలో బుధవారపేటలోని చెన్నకేశవ స్వామి గుడి ఆర్చి సమీపానికి చేరుకోగానే, మున్సిపాలిటీకి చెందిన చెత్త సేకరణ లారీ బద్రీనాథ్ బైకును బలంగా ఢీకొట్టింది. మృత్యుపాశమైన వెనుక టైరు: లారీ ఢీకొన్న వేగానికి బద్రీనాథ్ బైకుపై నుంచి కింద పడిపోగా, లారీ వెనుక చక్రం అతనిపై నుంచి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో కుడివైపు చంక నుంచి నడుము భాగం వరకు తీవ్రమైన గాయాలయ్యాయి. రోడ్డుపై రక్తపు మడుగులో పడి ఉన్న బద్రీనాథ్‌ను చూసిన స్థానిక మహిళలు మల్లీశ్వరి, సుంకులమ్మలు వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని ఆటోలో జీజీహెచ్‌కు తరలించారు. అయితే, అప్పటికే బద్రీనాథ్ పరిస్థితి విషమించడంతో వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు ధృవీకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. పోలీసులకు ఫిర్యాదు: లారీ డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడపడం వల్లే తన కుమారుడు మరణించాడని మృతుడి తల్లి జయమ్మ స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. చేతికి అందిన కొడుకు కళ్ల ముందే విగతజీవిగా పడి ఉండటం చూసి తల్లి జయమ్మ, అక్క కళ్యాణి రోదించిన తీరు స్థానికులను కలచివేసింది.

# యువకుడు మృతి



**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలం అబ్బీపురం గ్రామానికి చెందిన రవి తేజ (19) అనే యువకుడు చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందాడని మహానంది ఎస్ఐఎన్. రామ్మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన తెలిపిన వివరాల మేరకు. బుక్కాపురం గ్రామ సమీపంలోని చర్చి వద్ద ఆటో నడుపుకుంటూ వస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు బోల్తా పడిందన్నారు. ఆ సమయంలో రవితేజ అనే యువకుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ కోలుకోలేక మృతి చెందారన్నారు. ఈ ఘటన పై కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టామని ఎస్ఐ తెలిపారు.

# గ్రామస్థాయిలోనే ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక బృందం

**"వన్ మంత్‌వన్ విలేజ్‌ఫోర్ విజిట్స్" కార్యక్రమం అమలు.**

**ప్రతి గురువారం ఒకే గ్రామంలో అధికారులు పర్యటనలు.**

**నాలుగు విడతల్లో సమస్యల స్వీకరణ నుంచి పరిష్కారం వరకు చర్యలు.**

**రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి, వేగవంతంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం నుండి టెలికాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా రెవెన్యూ సంబంధిత సమస్యలను గ్రామస్థాయిలోనే త్వరితగతిన పరిష్కరించేందుకు రాష్ట్రవ్యాప్తంగా "వన్ మంత్ – వన్ విలేజ్ – ఫోర్ విజిట్స్" కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కింద ప్రతి గురువారం రోజున ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, అదే గ్రామాన్ని నెలలో నాలుగు వారాల పాటు అధికారులు సందర్శించాలని కలెక్టర్ సూచించారు. ఈ బృందంలో తహసీల్దార్, ఎంపీడీఓ, వీఆర్ఓ, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, మండల సర్వేయర్, పంచాయతీరాజ్ విభాగం ఏఈ, సాగునీటి శాఖ అధికారులు, అవసరమైతే అటవీ శాఖ అధికారులు పాల్గొని గ్రామాల్లో సమస్యలను గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు తక్షణ సేవలు అందించడం, పెండింగ్ ఫిర్యాదులను తగ్గించడం, వివాదరహిత గ్రామాల నిర్మాణం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి మండలంలో ప్రతి నెల ఒక రెవెన్యూ గ్రామాన్ని ఎంపిక చేసి నాలుగు విడతలుగా కార్యక్రమాన్ని అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. మొదటి విడతలో గ్రామంలో ఫిర్యాదుల స్వీకరణ, రికార్డుల ప్రదర్శన, సాధారణ సమస్యల పరిష్కారం చేపట్టాలి. రెండో విడతలో ఫీల్డ్ స్థాయి పరిశీలనలు నిర్వహించి వినతులపై విచారణ చేయాలి. మూడో విడతలో సమస్యల పరిష్కారం, ఆదేశాల జారీ, మ్యూటేషన్లు వంటి చర్యలు తీసుకోవాలి. నాలుగో విడతలో గ్రామ సభ నిర్వహించి పరిష్కరించిన అంశాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. భూమి హక్కుల నమోదు (ఆర్ ఓ ఆర్), వెబ్‌ల్యాండ్ సమస్యలు, సర్వే నంబర్లలో పొరపాట్లు, సరిహద్దు వివాదాలు, మార్గ హక్కుల సమస్యలు, కుటుంబ భూ వివాదాలు, ఆక్రమణలు, ఖాతా మార్పిడి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అందిన అన్ని ఫిర్యాదులను పీజీఆర్ఎస్‌లో నమోదు చేసి, సమయపాలనతో పరిష్కరించాల్సిందిగా సూచించారు. శాఖల మధ్య సమన్వయంతో గ్రామస్థాయిలోనే సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని, ప్రతి వారం కార్యక్రమ పురోగతిని స్వయంగా సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు. పీజీఆర్ఎస్ ద్వారా ఫిర్యాదుల నమోదు, పరిష్కారాన్ని ట్రాక్ చేస్తూ పారదర్శకతను మరింత పెంచుతామని పేర్కొన్నారు. మే 2026 నుండి ప్రతి నెల మొదటి నుండి నాలుగవ గురువారాల వరకు ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తూ, ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకాన్ని బలోపేతం చేయడమే లక్ష్యమని తెలిపారు. నిరంతర పర్యవేక్షణతో పారదర్శక పాలన అందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని కలెక్టర్ స్పష్టం చేశారు.

# క్రీడా స్ఫూర్తితో ఆడాలి అనసూయమ్మ మెమోరియల్









**రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఈబిజీ బ్రదర్స్**

**హోళగుంద పల్లె వెలుగు మే -06**

హోళగుంద మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం దివంగత శ్రీమతి ఈ. అనసూయమ్మ జ్ఞాపకార్థం రాష్ట్రస్థాయి మెగా టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్‌ను ఈ.బి.జి గోవింద్ గౌడ్ & సన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. యువ నాయకులు ఈ. రాజేంద్ర గౌడ్, భువనేష్ గౌడ్ మరియు టిడిపి నాయకులు రిబ్బన్ కట్ చేసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. అనంతరం మొదటి మ్యాచ్‌కు రాజేంద్ర గౌడ్ టాస్ వేయడంతో పోటీలు ఆరంభమయ్యాయి. ఈ సందర్భంగా రాజేంద్ర గౌడ్ మాట్లాడుతూ, తన తల్లి అనసూయమ్మ జ్ఞాపకార్థంగా క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ రాష్ట్రస్థాయి టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు గెలుపోటములను పక్కన పెట్టి క్రీడా స్ఫూర్తితో ఆడాలని సూచించారు. ఈ పోటీలలో విజేతగా నిలిచిన జట్టుకు రూ. 50,000 నగదు, రన్నరప్ జట్టుకు రూ. 30,000 నగదు బహుమతులను టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఈ. గోవింద్ గౌడ్ చేతుల మీదుగా అందజేయనున్నట్లు తెలిపారు. టోర్నమెంట్ నిర్వహణలో బాగోడి శ్రీనివాసులు, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మల్లికార్జున, హెచ్ మల్లయ్య, సిద్ధార్థ, మోయిన్, షాలి అమాన్, మహమ్మద్ గౌస్ తదితరులు ఆర్గనైజర్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు రాజేంద్ర గౌడ్‌ను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్ఎం కబీర్ సాబ్, టిడిపి మాజీ మండల కన్వీనర్ వీరన్న గౌడ్, జనసేన మండల కన్వీనర్ అశోక్, టిడిపి మండల మైనార్టీ అధ్యక్షుడు మోయిన్, ఎస్ఎంసి చైర్మన్ ద్వారకానాథ్, యువ నాయకులు ల్యాబ్ గిరి, తెలుగు యువత అధ్యక్షుడు బకాడి వీరేష్, సీనియర్ నాయకులు రామాంజిని, పంచగుండిగ వెంకటేష్, రారావి సిద్దు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల నూనెపల్లె మార్కెట్ యార్డ్ భూమి టీడీపీ కార్యాలయానికి చౌకగా కేటాయించడం పై ఎస్ డి పి ఐ ఆందోళన సమగ్ర విచారణకు డిమాండ్

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**





నంద్యాల పట్టణంలోని స్థానిక నూనెపల్లె మార్కెట్ యార్డ్‌కు చెందిన సుమారు 2 ఎకరాల విలువైన భూమిని చౌక ధరకు తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి కేటాయించడాన్ని సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్ డి పి ఐ) తీవ్రంగా ఖండించింది. ఈ మార్కెట్ యార్డ్ ప్రధానంగా రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఏర్పాటు చేయబడిందని, ఇలాంటి భూములను ఇతర అవసరాలకు వినియోగించాల్సి వస్తే తప్పనిసరిగా ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారమే లీజుకు ఇవ్వాలని ఎస్ డి పి ఐ నాయకులు స్పష్టం చేశారు. చౌకగా కేటాయించడం వల్ల ప్రభుత్వ ఖజానాకు నష్టం కలగడమే కాకుండా, ఒక రాజకీయ పార్టీకి ధరతంగా ఇచ్చినట్టే అని ఆరోపించారు. ఈ వ్యవహారంలో పారదర్శకత లేకపోవడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, పూర్తి స్థాయి విచారణ జరిపించి నిజానిజాలను వెలికి తీయాలని డిమాండ్ చేశారు. రైతుల హక్కులను కాపాడే దిశగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, అవసరమైతే లీజు ఒప్పందాలను పునఃసమీక్షించాలని, లేకపోతే ఈ భూమి కేటాయింపును వెంటనే రద్దు చేయాలని ఎస్ డి పి ఐ స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు హనీఫ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజాజ్ హుస్సేన్ తదితర నాయకులు పాల్గొన్నారు. అనంతరం నంద్యాల డీఆర్ఓ రాము నాయక్‌కు వినతిపత్రం సమర్పించారు.

# మహిళల భద్రతే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు






శక్తి యాప్ నీ చెంత ఉంటే.... మీరు పోలీసుల రక్షణలో ఉన్నట్లే..

కొత్త చట్టాలపై అవగాహన కలిగి ఉండండి.

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

మహిళలు చిన్నారుల భద్రత మరియు శక్తి యాప్ ప్రయోజనాలపై నంద్యాల జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కల్పించాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు జిల్లాలోని పోలీసు అధికారులు వారి పోలీస్ స్టేషన్ ల పరిధిలోని వివిధ గ్రామాలలో మహిళల భద్రత, శక్తి యాప్ వలన కలిగే ప్రయోజనాలు ,సైబర్ క్రైమ్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, బాల్యవివాహాలు, కొత్త చట్టాలు మొదలగు వాటిపై ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి విస్తృతంగా అవగాహన కల్పించడం జరుగుతుంది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలు, చిన్నారుల రక్షణ కొరకు శక్తి యాప్ ను రూపొందించడం జరిగిందని కావున మహిళలు వారి యొక్క సెల్ ఫోన్లలో శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా ఆపద సమయంలో పోలీసులు మీ చెంత ఉన్నట్లేనని తెలియజేస్తూ శక్తి యాప్ ప్రయోజనాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది. అంతేకాక జిల్లా ఎస్పీ నంద్యాల జిల్లా వ్యాప్తంగా శక్తి టీం బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బృందాలు ముఖ్యమైన కూడలలో షాపింగ్ కాంప్లెక్స్ లలో నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న ప్రదేశాలలో సంచరిస్తూ మహిళల రక్షణ కొరకు గస్తీ నిర్వహించడంతో పాటు ఉచితంగా అవగాహన కల్పించడం జరుగుతుంది. అంతేకాక సైబర్ క్రైమ్ నేరాలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, రోడ్డు ప్రమాదాలు నివారణ, బాల్య



వివాహాల నివారణ, పోక్సో కేసులు, మహిళలపై చిన్న పిల్లలపై నేరాలు మరియు కొత్త చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది. అంతేకాక అత్యవసర సమయంలో ఉపయోగించవలసిన టోల్ ఫ్రీ హెల్ప్లైన్ డయల్ 100, 112, 1930,1972, నంబర్ల గురించి కూడా అవగాహన కల్పించారు.అంతేకాక ఎవరైనా మీ చుట్టుపక్కల ప్రదేశాలలో అనుమానాస్పదంగా సంచరించిన లేదా ఏదైనా చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న అట్టి వారి వివరాలు ప్రతి పౌరుడు మీ బాధ్యతగా పోలీసులకు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని పోలీస్ అధికారులు తెలియజేశారు.

# గాజులపల్లెలో దంచి కొట్టిన వాన







**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలం గాజులపల్లె, బసాపురం గ్రామాల్లో కుండపోతగా వర్షం కురిసింది. బుధవారం సాయంత్రం ఈదురు గాలులు, ఉరుములతో వర్షం కురడంతో నంద్యాల-గిద్దలూరు రహదారిలో రాకపోకలు సాగించే వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.ఈ అకాల వర్షాలతో రైతులకు భారీ నష్టం వాటిల్లుతుందని మొక్కజొన్న రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బలమైన ఈదురు గాలులతో వాన కారణంగా చేతికొచ్చిన వరి,మొక్కజొన్న, మామిడి రైతులు నష్టపోయారు. ఎక్కువ మొత్తంలో అరటి, మామిడి రైతులను అకాల వర్షం నష్టపరిచిందిపోలాలు, కల్లాల్లో ఆరబెట్టిన మొక్కజొన్న, వరి ధాన్యం తడిసిపోకుండా రైతులు పట్టాలు కప్పుకొని తీవ్ర ఇబ్బందులు పడ్డారు.బలమైన ఈదురు గాలులతో వాన కారణంగా చేతికొచ్చిన మామిడి పంట అకాల వర్షంతో తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా విద్యుత్ శాఖ కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు.

# మే 9 న 'డైరెక్టర్స్ సాబ్' లఘు చిత్రం విడుదల

**విజయనగరం టౌన్ : పల్లె వెలుగు మే -06**



స్థానిక కళాకారుల ప్రతిభతో రూపొందిన 'డైరెక్టర్స్ సాబ్' అనే స్వతంత్ర చిత్రం ఈ నెల 9వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. బుధవారం విజయనగరంలోని ధర్మపురిలో ఉన్న సిరి సహస్ర నిలయం (జడ్పీ క్యాంప్ కార్యాలయం) వేదికగా జరిగిన కార్యక్రమంలో చిన్న శీను సోల్జర్స్' అధ్యక్షురాలు సిరమ్మ ఈ చిత్ర విడుదల తేదీని ప్రకటించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిరమ్మ మాట్లాడుతూ ఁ. యువత తమలోని సృజనాత్మకతను చాటుకుంటూ ఇలాంటి వైవిధ్యభరితమైన చిత్రాలను నిర్మించడం అభినందనీయమని కొనియాడారు. 'ఎపిక్ ప్రెసెంట్' అనే అంతర్జాల వేదిక (యూట్యూబ్) ద్వారా విడుదలవుతున్న ఈ చిత్రం అందరినీ అలరించాలని ఆమె ఆకాంక్షించారు. ఎపిక్ ప్రెసెంట్ అంతర్జాల వేదిక (యూట్యూబ్ ఛానల్) మే 9, 2026న కోరాడ సతీష్ దర్శకత్వంలో విడుదల కానుంది. ఈ కార్యక్రమంలో చిత్ర దర్శకుడు కోరాడ సతీష్, ప్రధాన నటులు రాజేష్, జై నివాస్ మరియు చిత్ర బృంద సభ్యులు పాల్గొన్నారు. తమ ప్రయత్నాన్ని ప్రోత్సహించి, అండగా నిలిచిన సిరమ్మకు చిత్ర యూనిట్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## సూర్యనారాయణ స్వామి ఆలయంలో ఘనంగా 'సంకష్టహర చతుర్థి' వేడుకలు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



కర్నూలు నగరంలోని శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవాలయంలో సంకష్టహర చతుర్థిని పురస్కరించుకుని బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. అవధూత దత్త పీఠాధిపతి పరమపూజ్య శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారి దివ్య ఆశీస్సులతో భక్తిశ్రద్ధల నడుమ ఈ వేడుకలు జరిగాయి. లక్ష్మీ గణపతి హోమం: ఉదయం ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా లక్ష్మీ గణపతి మూల మంత్ర సహిత హోమాన్ని ప్రారంభించారు. లోక కల్యాణార్థం, భక్తులకు ఉన్న విఘ్నాలు తొలగి ఐశ్వర్య ప్రాప్తి కలగాలని ఆకాంక్షిస్తూ పూర్ణాహుతితో హోమాన్ని ముగించారు. వ్రత పూజలు – ప్రసాద వితరణ: సాయంత్రం ప్రదోష కాల సమయంలో శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి సన్నిధిలో 'సంకష్టహర చతుర్థి వ్రతం' విశేషంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని పూలతో సుందరంగా అలంకరించి, ప్రత్యేక అర్చనలు చేశారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి వ్రత పూజల్లో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ ప్రాంగణం భక్తుల 'గణపతి బప్పా మోరియా' స్మరణతో మార్మోగింది.

## ఏపీ పురోగతికి అంతర్జాతీయ గుర్తింపు

**పల్లె వెలుగు మే -06**



ఒక దేశం లేదా రాష్ట్రం ఆర్థికంగా ఎదగాలంటే కేవలం వనరులు ఉంటే సరిపోదు, వాటిని సంపదగా మార్చగల విజన్ ఉన్న నాయకత్వం కావాలి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును...ఒక దేశం లేదా రాష్ట్రం ఆర్థికంగా ఎదగాలంటే కేవలం వనరులు ఉంటే సరిపోదు, వాటిని సంపదగా మార్చగల విజన్ ఉన్న నాయకత్వం కావాలి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ప్రతిష్ఠాత్మక 'ద ఎకనమిక్ టైమ్స్' సంస్థ 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' పురస్కారంతో గౌరవించడం ఆ విజన్‌కు లభించిన అంతర్జాతీయ గుర్తింపు. ఇది కేవలం ఒక వ్యక్తికి దక్కిన గౌరవం కాదు; గత అయిదేళ్ల అనిశ్చితి నుంచి ఆంధ్రప్రదేశ్ మళ్ళీ ప్రగతిపథంలోకి మళ్లిందని, పెట్టుబడులకు మళ్ళీ సురక్షితమైన స్వర్గధామంగా మారిందని ప్రపంచానికి చాటిచెప్పే బలమైన సంకేతం. ఆధునిక భారతదేశ ఆర్థిక చరిత్రలో కొన్ని పేర్లు కేవలం పదవులకే పరిమితం కావు, అవి ఒక శకానికి నాంది పలుకుతాయి. అటువంటి పేర్లలో చంద్రబాబుది అగ్రస్థానం. విచ్ఛిన్నమైన ఆర్థిక వ్యవస్థను, అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని అతి తక్కువ కాలంలోనే తిరిగి పెట్టుబడుల స్వర్గధామంగా మార్చడం ఆయన పరిపాలనా దక్షతకు నిదర్శనం. చంద్రబాబు సంస్కరణల ప్రస్థానం నేటిది కాదు. 1990వ దశకంలో ప్రపంచం ఇంకా గ్లోబలైజేషన్ వైపు అడుగులు వేస్తున్న తరుణంలోనే ఆయన హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చి భారతదేశాన్ని సాఫ్ట్‌వేర్ రంగంలో అగ్రగామిగా నిలిపారు. నేడు నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆయన ముందున్న సవాలు మరింత పెద్దదైనా, అకుంఠిత దీక్షతో ముందుకు సాగుతున్నారు. గతంలో ఆంధ్రప్రదేశ్ సులభతర వాణిజ్యంలో (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) ప్రథమ స్థానంలో ఉండేది, కానీ నేడు ఆయన దానిని మరో మెట్టు ఎక్కించి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అనే సరికొత్త లక్ష్యంతో ముందుకు వెడుతున్నారు. పారిశ్రామిక అనుమతుల ప్రక్రియలో ఎర్ర తివాచీ పరిచి, నిర్ణయాల్లో వేగాన్ని పెంచడం ద్వారా పెట్టుబడిదారులలో అచంచలమైన నమ్మకాన్ని కలిగించారు. ఈ నమ్మకమే కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన కొద్ది కాలంలోనే సుమారు రూ.20 లక్షల కోట్ల మేర పెట్టుబడుల ఒప్పందాలు రాష్ట్రానికి వచ్చేలా చేసింది. ఇది ఒక నాయకుడిపై ఉన్న నమ్మకం మాత్రమే కాదు, ఆ నాయకుడు సృష్టించిన వ్యవస్థపై ఉన్న భరోసా. చంద్రబాబు సంస్కరణలు కేవలం ఐటీ రంగమే కాకుండా, భవిష్యత్తు అవసరాలైన గ్రీన్ ఎనర్జీ, సెమీ కండక్టర్స్, ఎలక్ట్రానిక్స్, తయారీ రంగాలను ఏపీకి రప్పించడంలో అసాధారణమైన చొరవను చూపుతున్నాయి. ఎకనమిక్ టైమ్స్ జ్యూరీ సైతం ఆయనలోని 'టెక్నాలజీ బేస్డ్ గవర్నెన్స్'ను ప్రత్యేకంగా ప్రశంసించడం గమనార్హం. ప్రభుత్వ యంత్రాంగంలో పారదర్శకత, జిల్లా కలెక్టర్లకు నిర్దిష్టమైన రేటింగ్ సిస్టమ్, పెట్టుబడిదారులకు ప్రోత్సాహకాలు సకాలంలో అందేలా 'ఎస్క్రో అకౌంట్'ల వంటి వినూత్న ఆలోచనలు భారతదేశంలోనే ఏపీని అగ్రగామిగా నిలబెట్టాయి. సునీల్ భారతీ మిట్టల్, సజ్జన్ జిందాల్, ఉదయ్ కోటక్ వంటి భారత పారిశ్రామిక దిగ్గజాలతో కూడిన జ్యూరీ ఏకగ్రీవంగా చంద్రబాబును ఎంపిక చేయడం వెనుక ఆయన పట్ల పారిశ్రామిక లోకంలో ఉన్న క్రెడిబిలిటీ స్పష్టంగా కనిపిస్తోంది. గతంలో అరుణ్ జైట్లీ, ఎస్.జైశంకర్ వంటి జాతీయ స్థాయి మేధావులు అలంకరించిన ఈ వేదికపై ఇప్పుడు మన నాయకుడు నిలవడం ప్రతి తెలుగువాడి ఆత్మగౌరవాన్ని హిమాలయాలంత ఎత్తుకు తీసుకెళ్లింది. అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా, విశాఖను పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దాలనే ఆయన సంకల్పానికి ఈ 'బిజినెస్ రిఫార్మర్' అవార్డు ఒక శక్తిమంతమైన ఊతాన్నిస్తుంది. రాజకీయాలకు అతీతంగా, అభివృద్ధిని ఆకాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ గౌరవాన్ని రాష్ట్ర పునర్నిర్మాణానికి ఒక శుభసూచకంగా, 'బ్రాండ్ ఆంధ్రప్రదేశ్' పునరుజ్జీవంగా భావిస్తున్నారు. చంద్రబాబు నాయకత్వం ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రథానికి ఇరుసు లాంటిది. ఒక నాయకుడికి విజన్ ఉంటే, ఆ విజన్ వెనుక ఒక జాతి కదిలితే ఎలాంటి అద్భుతాలు సృష్టించవచ్చో ఆయన నిరూపిస్తున్నారు. ఈ అవార్డు కేవలం ఒక వేడుక కాదు, ఇది ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శకానికి నాంది, రాష్ట్ర ప్రగతి ప్రయాణంలో ఒక మైలురాయి.

# మహానందిలో అనాథ శవం





**మహానంది, పల్లె వెలుగు**

మహానందిలోని తెలుగు గంగ కాలనీ వద్ద గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందినట్లు ఏఎస్ఐ మౌలాలి బుధవారం తెలిపారు. ఇతను మహానందిలో కొద్దిరోజులుగా బిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నారు. మృతిచెందిన వృద్ధుడికి సుమారు 70 సంవత్సరాలు ఉండవచ్చు అన్నారు. మృతుడి పూర్తి వివరాలు తెలియకపోవడంతో అనాధ శవంగా గుర్తించి అంత్యక్రియలు నిర్వహించామన్నారు. మృతదేహాన్ని మహానంది తహసిల్దార్ రమాదేవి పరిశీలించారు. పంచనామా నిర్వహించారు. మృతుడి ఆచూకీ ఎవరికైనా తెలిస్తే మహానంది పోలీస్ స్టేషన్ కు సంప్రదించాలన్నారు.

# పరిహారం ఇవ్వకుండా పనులా

**కంపెనీ సిజిఎంను నిలదీసిన రైతులు**

**పవర్ గ్రిడ్ పనుల అడ్డగింత**

**ఆలూరు : పల్లె వెలుగు మే -06**



పరిహారం చెల్లించకుండా కర్నూలు జిల్లా ఆలూరు మండలం మనేకుర్తి గ్రామంలో చేపట్టిన పవర్ గ్రిడ్ పనులను బుధవారం రైతులు అడ్డుకున్నారు. ఎపి రైతు సంఘం ఆధ్వర్యాన ఈ కార్యక్రమం చేపట్టారు. కంపెనీ సిజిఎంను నిలదీశారు. దీంతో, కంపెనీ ప్రతినిధులు పనులను నిలిపివేసి వెనుదిరిగారు. సారవంతమైన పంట భూముల సేకరణకు వ్యతిరేకంగా రైతులు గతంలో ఆందోళనకు దిగారు. అయినా, ప్రభుత్వ అధికారులు, పవర్ గ్రిడ్ అధికారులు రైతుల ఆర్థిక ఇబ్బందులను గుర్తించి వారిని నమ్మించి, భయబ్రాంతులకు గురి చేసి 191.66 ఎకరాలను బలవంతంగా లాక్కున్నారు. నాలుగు నెలలు కావస్తున్నా పరిహారం అందించకుండా ఆ భూముల్లో చదును పనులు చేపడుతున్నారు. దీంతో, ఎపి రైతు సంఘం ఆధ్వర్యాన రైతులు ఈ పనులను అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో అక్కడికి వచ్చిన పవర్ గ్రిడ్ కార్పొరేషన్ సిజిఎం శ్రీనివాస్ మూర్తిని నిలదీశారు. తమతో చేసుకున్న ఒప్పందం ప్రకారం ఎకరాకు రూ.18 లక్షలు, రీసర్వేతో సంబంధం లేకుండా పట్టా పాసుపుస్తకంలో ఎంత విస్తీర్ణం ఉంటే అంత పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంట నష్టపరిహారం కింద ఎకరాకు మిర్చికి రూ.1.50 లక్షలు, పత్తికి రూ.95 వేలు, ఇంకుడు గుంతలకు, డ్రిప్ వేసుకున్న రైతులకు, పొలాల్లోని చెట్లకు పరిహారం ఇవ్వాలని ఒప్పందం చేసుకొని నాలుగు నెలలు అవుతున్నా ఎటువంటి పరిహారమూ ఇవ్వకుండా పనులు చేపట్టడం ఏమిటని ప్రశ్నించారు. తమకు పూర్తి స్థాయిలో పరిహారం ఇచ్చిన తర్వాతే పనులు మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు. అంతవరకూ పనులు జరగనివ్వబోమని తేల్చి చెప్పారు. దీంతో, కంపెనీ ప్రతినిధులు పనులను నిలిపుదల చేసి వెనుదిరిగారు. ఈ కార్యక్రమంలో రైతులు చిన్నఆంజనేయ, ప్రకాష్, నాగరాజు, వీరేష్, లక్ష్మి కాంత్, విజయ్, ఆగులూరి, దేవేంద్ర, రైతు సంఘం స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిరోధంపై అవగాహన

**భీమిని పట్నం : పల్లె వెలుగు మే -06**

అక్షయ తృతీయ సందర్భంగా బాల్య వివాహాలు జరిగే అవకాశం ఉందని భావించిన స్త్రీ శిశు సంక్షేమ శాఖ, జివిఎంసి 3వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆదివారం ఆ శాఖ అధికారులు అవగాహన కల్పించారు. 3వ వార్డు పరిధి మహాత్మాగాంధీ కల్యాణ మండపం, బస్టాప్, గంట స్తంభం, పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలు, పాత బస్టాండ్‌లో బాల్య వివాహాల నిరోధక చట్టం-2026పై అవగాహన కల్పించారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. గోడలపై పోస్టర్లు అతికించారు. ఈ సందర్భంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రొటెక్షన్ అధికారి దాసరి చంద్రశేఖర్ మాట్లాడుతూ, బాల్య వివాహాల నిరోధానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే చైల్డ్ హెల్ప్ లైన్ 1098కి సమాచారం తెలియ జేయాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఊర్మిళ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పెందుర్తి : రైతు బజార్ సమీపంలో బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ, ప్రజలకు బాల్య వివాహ నిరోధక చట్టం- 2006 గురించి వివరించారు. 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు బాలురకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమని, అటువంటి వివాహాలు చేసే వారు, ప్రోత్సహించే వారు, పాల్గొనే వారు అందరూ శిక్షార్హులని అవగాహన కల్పించారు. ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని, అవసరమైతే చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

# మానసిక ఆరోగ్యం మానవాభివృద్ధికి పునాది

**పల్లె వెలుగు : పల్లె వెలుగు మే -06**

దేశాభివృద్ధికి 'సౌభాగ్యాని ప్రజారోగ్యం ముఖ్యమైనది.ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ఆరోగ్యంఅంటేశారీరక మానసిక 'సాంఘిక ఆధ్యాత్మిక 'కుశలత అంతే కానీ కేవలం ఒక వ్యాధి గాని వైకల్యం కాని లేక పోవడం మాత్రమే కాదని పేర్కోవడం గమనార్హం.మానసికఆరోగ్యం ఆర్థిక వ్యవస్థలో ఉత్పాదక శక్తిని ఉత్పత్తినిపెంచుతుంది. మానసిక ఆరోగ్యం మానవాభివృద్ధి కి శ్రేయస్సుకు పునాదలాంటిది. మానవ జాతిలో శ్రామిక సామర్థ్యం ఇనుమడించిసమర్ధవంతంగా పనిచేయడానికి దోహద పడుతుంది."ఆరోగ్య మే మహాభాగ్యం అనేది" సమాజం యొక్క జీవన విధానం కావాలి. ఆరోగ్యం బాగుంటెనే అంతా బాగుంటుంది. నేటి ఉరుకుల పరుగుల జీవన విధానంలో మానసిక ఆరోగ్యమే మహాభాగ్యం అంటున్నారు.మానసిక వైద్య నిపుణులు. నాటి కాలాన్ని బట్టి పెద్దలు ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. కాని ఇప్పటి పరిస్థితులు ఆస్తులు భౌతిక సంపదకై పెంపర్లాడే సంస్కృతి నెలకొంది."హైటెక్ యుగంలో మానవ జీవితం పరుగులమయమై పోటీ పోలికల వాతావరణం నెలకొన్నది. ఉదయం మేల్కొనప్పటి నుండి రాత్రి పడుకునే వరకు ఒకటే టెన్షన్ టెన్షన్ . బిజీ జీవితం కనీసం కుటుంబ సభ్యులతో సైతం గడుపలేని దయనీయ పరిస్థితులు నెలకొన్నాయి. నేడు ఔత్సాహిక యువ తరంలో శారీరకసమస్యలతో పాటు మానసిక సమస్యల్లో వున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. కొందరు మానసిక సమస్యలు బయటకు చెప్పుకోలేక లోలోపల సతమత మౌతున్నారని ఆరోగ్య సర్వేలు వెల్లడిస్తున్నాయి. మారిన సామాజిక' ఆర్థిక సాంస్కృతిక 'సాంకేతిక మార్పుల వల్ల మానవులు ఒడిదొడుకులకు గురౌతున్నారు.కాలాని ఆనుగుణంగా అన్ని విషయాలలో మానవుడు వేగాన్ని పెంచాడు. అన్నిరంగాలలో సంపూర్ణ "పోలికత్వం " "పోటీతత్వం" పెరిగి పోయి భౌతిక సంపదపై మోజు పెరిగింది. అందరికంటె ఎక్కువ ఆర్థిక సంపద కలిగివుండాలన్న వాణిజ్య వాదం రాజ్య మేలుతుంది.భౌతిక సంపదపట్ల కాంక్ష పెరిగి బౌద్ధిక తాత్వికత తరిగి నైతికతక విలువలు క్షీణించి మానసిక ఆందోళన ఒత్తిడి మనిషి పాలిటి శాపంగా పరిణమించింది. ఈనేపథ్యంలో మానసిక ఆరోగ్యం ప్రాముఖ్యతను సంతరించుకుంది. జీవిత లక్ష్యాలను సాధించడానికి ఆనందంగా జీవించేందుకు శారీరక దారుఢ్యం తో పాటు మానసిక ఆరోగ్యం బాగుండేలా చూసుకోవాలి. ఇందుకు కావలసిన అవగాహన చైతన్యం ప్రజల్లో కలిగించి అప్రమత్తంగా ఉండేందుకు కార్యాచరణ ప్రణాళికలను రుపొందించుకుని తగిన జాగ్రత్తలు పాటించాలి.మానసిక ఆరోగ్యాన్ని అశ్రద్ధ చెసినచో చికిత్సను మధ్యలో ఆపి వేసిన అదుపు తప్పే ప్రమాదం వుంది. దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు మానసిక ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపిస్తాయి. మానసిక ఆరోగ్యం శారీరక ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుంది. మానవుడు శారీరక మానసిక ధారుఢ్యత పట్ల అప్రమత్తంగా ఉండేందుకు అవసరమైన ఆరోగ్య సూత్రాల పట్ల అవగాహన కలిగి ఉండాలి.మానసిక రోగం సమస్యలు చెబితే చాలా మంది బయంతో వణికి పోతారు.మానసిక జబ్బు గురించి చర్చించడానికి చెప్పుకోవడానికి సంకొచిస్తారు తమలో తాము మదన పడి వ్యాధి తీవ్రతను పెంచుకునే ధోరిణి పెరిగిందని ఆరోగ్య సర్వేలు చెబుతున్నాయి.2020 నాటికి ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం 45 కోట్ల మంది ప్రజలు మానసిక దుర్బలత్వంతో 'వైకల్యంతో బాధ పడుతున్నారు. భవిష్యత్తులో ఈ సమస్య తీవ్రమయ్యే సూచన లున్నాయని వైద్య 'ఆరోగ్య అద్యయనాలు వెల్లడించాయి మానసిక ఒత్తిడి అనేది రెండవ అతిపెద్ద తీవ్రమైన వ్యాధిగా మారి ప్రజల మీద ఆర్థిక భారాన్ని మోపుతోంది.( ముర్రే అండ్ లోపెజ్) 1996 లో జరిపిన అధ్యయనం ప్రకారం అభివృధి చెందిన' అభివృధి చెందుతున్న దేశాలలో ఒత్తిడి పెరిగి మానసిక సమస్యలు తీవ్రమై మానసిక వ్యాధుల.వైద్య ఖర్చులు మోయలేని ఆర్థిక భారాన్ని కలిగిస్తుందని తన పరిశోధనలో చెప్పాడు.మానసిక వైద్య నిపుణుల అంచనా ప్రకారం 40 శాతం మంది పిచ్చి వాళ్లే ఉన్నారని వైద్యారోగ్య సర్వేలు వెల్లడిస్తున్నాయి. వాస్తవానికి సమాజములో 2.శాతం మంది మాత్రమేమానసికంగా ఫిట్ గా ఉన్నట్లు అంచనాలు తెలుపుతున్నాయి.మానసిక వైకల్యం వచ్చిన వారిలో సగానికి పైగా 14 ఏళ్ల లోపు వయసువారు ఉన్నారని ఈ వయసు నుంచి ఈ సమస్య ప్రారంభమౌతుందనీ ఆరోగ్య సర్వేలు వెల్లడిస్తున్నాయి. .మొత్తం 20 శాతం మంది బాల బాలికల్లో ఈ అవలక్షణం ఉన్నట్లు తేలింది.బాల్య



దశలో కుటుంబాలలో జరిగిన హింస 'నిర్లక్ష్యం భయంకర సంఘటనలు సామాజిక పరిస్థితుల కారణంగా మానసిక వైకల్యం చెందడం సర్వ సాధారణ కారణంగా మానసిక వైధ్యులు చెబుతున్నారు.మన సమాజంలో వింత ప్రవర్తనలు వింత పోకడలు ఉన్న వ్యక్తులు కనిపి స్తుంటారు. ఒకరికి డబ్బు పిచ్చి' ఒకరికి తిండి పిచ్చి ' నగల పిచ్చి' ఆస్తుల సంపాదన పిచ్చి' సినిమాలు విపరీతంగా చూడడం' నటన పిచ్చి 'గొప్పలు చెప్పుకునే పిచ్చి' ఆడంబరాలకు పోయేపిచ్చి' వివిధ రకాల మానసిక రుగ్మతలు వున్న వారు మన చుట్టూ కనిపిస్తుంటారు. ఇతరులను అకారణంగా భాదించే షాడిస్ట్ వైఖరి వున్న వ్యక్తులు వుంటారని ఏదైనా అవధులు.దాటిన అలవాటు లక్షణం పిచ్చి కింద పరిగణిస్తారు. మానసిక వైపల్యాలు. వైద్య పరిభాషలో మానసిక వైపల్యాలు అనేక రకాలు గా పేర్కొంటారు. డిప్రెషన్ 'యంగ్సిటి "యాంగ్సిటి నురోసిస్ 'బైపోలార్ డిజార్డర్ సోషల్ 'యంగ్సిటీ డిజార్డర్ పానిక్ డిజార్డర్ 'అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్ 'పోస్ట్ ట్రామా టెక్ డిజార్డర్' ఫోబియా 'మానియా స్క్రిజోఫెనియ' డిల్లుషన్ డిజార్డర్ స్లీప్ డిజార్డర్ ' ఇన్ఫరియారిటీ కాంప్లెక్స్'సుపిరియారిటీ కాంప్లెక్స్ అడ్డిక్షన్ 'ఇల్లుషన్ 'లాంటి మానసిక వైకల్యాలు వుంటాయి.మానసిక ఉద్రిక్తతలను తగ్గించుకోక పోవడం వల్ల నిగ్రహశక్తి కోల్పోవడం వల్ల మానసిక రుగ్మతలు పెరుగుతున్నాయి కష్ట కాలంలో (సమయంలో) క్లిష్ట పరిస్థితుల్లో ఒత్తిడి కి లోనుకాకుండా కుంగి పోకుండా మనోధైర్యం తో ఆలోచనలు చేస్తే మెదడు సక్రమంగా పనిచేస్తుందని వైద్యులు సలహా మానసిక ఒత్తిడి విషవలయంలో పడకుండా ఓరుపు 'సహనం 'ప్రశాంతతనిగ్రహం. అలవరుచుకోవాలి. మానసిక ప్రశాంతత జీవన శైలిలి మానసిక ప్రశాంతత జీవన శైలిపై ఆదారపడి ఉంటుంది. రోజు వ్యాయామము మెడిటేషన్ 'సోషల్ ఇంటరాక్షన్ పౌష్ఠిక ఆహారం 'రిలాక్సేషన్ ఎక్సర్సైజ్ 'చేయాలి.మనసుకు హాయి నిచ్చే సంగీతం వినడం .భజన ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భాగస్వామ్యం కావడం. పెద్ద., సమస్యలు వచ్చినప్పుడు ఆందోళనకు గురికాకుండా కుంగి పోకుండా ఉద్రిక్తతలకు లోనుకాకండ మనసును దృఢంగా వుంచుకోవాలి. ప్రతి సమస్యకు పరిష్కారం వుందన్న విషయాన్ని బలంగా నమ్మాలి. మన పట్ల మనకు నమ్మకం వుండాలి. సహసంతో సమస్య పరిష్కార మార్గాలను అనుసరించాలి.ఇలా చేస్తే మానసిక రుగ్మతలు అనారోగ్య సమస్యలు మన దరి చేరవు.అని మానసిక వైద్యులు చెబుతున్నారు. క్లిష్టతరమైన సమస్యలు వస్తే తల మునకలు కాకుండా తోటి వారితో షేర్ చేసుకొని వారి సహాయం సలహా తీసుకుంటే ఆందోళన ఒత్తిడి తగ్గుతుంది. అందని వాటికి అర్రులు చాచడం నెరవేరని సాధ్యం కాని పనుల గురించి ఆలోచించడం మానుకోవాలి. ఆందోళన చెందకుండ మనసును దృఢంగా వుంచుకోవాలి.వృద్ధుల్లో మానసిక కుంగు బాటు ఎక్కువ ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం కావడం నవ నాగరికత విదేశీ సంస్కృతి 'విదేశీ చదువులు' విదేశీ కొలువల పై పెరిగిన క్రేజీ వల్ల వృద్దా ప్యంలో వుండే ఒంటరి తల్లి తండ్రుల సంఖ్య రోజురోజుకు పెరిగి పోయింది. ఆత్మీయత కరువై ఆంథోళన ఒత్తిడి వారికి శాపంగా పరిణమించింది ఈ స్థితి .వల్ల చాలా మంది వృద్ధులు మానసిక వ్యాధులతో ఆసుపత్రుల్లో చేరేవారి సంఖ్య గణనీయంగా పెరిగిందని ఆరోగ్య సర్వేలో తేలిన నిజం. వృద్ధులతో పాటు మధ్య వయసు వారిలో కూడా మానసిక వ్యాధులు వస్తున్నాయి.మానసిక చికిత్స కేంద్రాలకు వచ్చే వారిలో వృద్దులు 25 శాతం మంది ఉన్నారని సర్వేలో తేలింది. వృద్ధులు ఎక్కువగా డిప్రెషన్ 'నిద్రలేమి 'ఆందోళన కుంగుబాటు' డిమెన్షియాలాంటి మానసిక రుగ్మతలతో ఆసుపత్రులకు వస్తున్నారు.వృద్ధా ప్యంలో మానసిక అనారోగ్యం కలుగకుండా జాగ్రత్తలు పాటించాలి. కుటుంబ సభ్యులు వృద్ధుల పట్ల ప్రేమ ఆదరణచూపించాలి .సకాలములో వైద్య ఆరోగ్య సలహాలు తీసుకొని చికిత్సచేయించుకోవాలి.మానసిక సమస్యలు ఏర్పడితే వయసుతో సంబంధం లేకుండా సైక్రటిస్ట్ (మానసిక వైద్యుని) వద్ద చికిత్స తీసుకోవాలి. వాయిదా వేయడం మానుకోవాలి. సమాజం వేగంగా పరుగెడుతుంది.ఉరుకుల పరుగు ల జీవితం లో ఓర్పు' సహనం సమన్వయం 'అలవాటు చేసుకోవాలి. అల్ప కాలములో అత్యధిక ధనికులు కావాలని ప్రపంచాన్ని జయించాలని జీవితములో నిరంతరం పరుగులు పెడుతున్నారు. ఈ వేగములో పడికుటుంబ సభ్యులను పట్టించుకోవడం లేదు.ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. బంధాలను అనుబంధాలను మరిచి పోతున్నారు."జీవితములో వేగం ఉండాలి కాని వేగమే జీవితం కాకూడదు".కష్టాల్లో బాధల్లో మన వాళ్ళు ఆత్మీయులు తోడుంటే ఆ ధైర్యమే వేరుగా ఉంటుంది.డబ్బులు పోతే మళ్ళీ సంపాదించవచ్చు .బంధాలు అనుబంధాలు తెంచుకుంటే తిరిగి రావు.వ్యసనాలకు స్వస్తి చెప్పి నవ్వుతూ నవ్విస్తూ జీవిస్తే ప్రశాంతత చేకూరి మానసిక సమస్యలు రావు.కష్టాలు సమస్యలు బాధలు మన జీవితములో అంతర్బాగాలు అవి వుంటూనే ఉంటాయి. వాటితో సహజీవనంచెయ్యల్సిందే .వాటికి భయపడకుండా మనోధైర్యం తో ఎదురుకోవాలి. చింతన మానుకొని ప్రశాంతతను పెంచుకొని శాంతియుత జీవనం కొనసాగిస్తే మానసిక ఆరోగ్యం మన సొంతమవుతుంది. మన ఆరోగ్యం మన చేతుల్లోనే వుంది .మానసిక ఆరోగ్యమే మహాభాగ్యము అనేది మన జీవన శైలి కావాలి.ప్రభుత్వాలు బిక్నృషిలి మానసిక ఆరోగ్య విధానాలు కేవలం మానసిక వైకల్యాలు పరిమితం కాకూడదు."మానసిక ఆరోగ్యమే" లక్ష్యంగా వైద్య ఆరోగ్య విధానాలు రూపొందించాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ సభ్య దేశాల వైద్య ఆరోగ్య విధానాలను సమన్వయం చేసుకుంటూ కాలానుగుణంగా వస్తున్న వైద్య విధానాల పట్ల అవగాహన చైతన్యం కలిగిస్తుంది. వివిధ ప్రభుత్వాలు అమలుచేస్తున్న వ్యూహాలను ప్రణాళికలను ఏకీకృతం చేస్తూ సంఘటిత పరుస్తోంది .మానసిక ఆరోగ్యం కోసం ప్రభుత్వ సమాజం సమిష్టి కృషి చెయ్యాలి.భవిష్యత్ మానవ వనరులైన పిల్లల మనో వికాసానికి చేయూతను ఇచ్చే కార్యాచరణకు పూనుకోవాలి.పిల్లల పెంపకం 'చైల్డ్ సైకాలజీ 'అంశాల మీద టీచర్స్ కు తల్లి తండ్రులకు అధ్యాపకులకు "శిక్షణ కేంద్రాలు"ఏర్పాటు చెయ్యాలి. మానసిక ఆరోగ్యం పట్ల యూనివర్సిటీలలో అధ్యయనం పరిశోధనకు ప్రభుత్వం బడ్జెట్ కెటాయించాలి. పేదరికం "నిరుద్యోగం 'ఆర్థిక అసమానతలు 'ప్రాంతీయ అసమానతలు 'సామాజిక అంతరాలు స్త్రీ 'పురుష 'లింగ వివక్షత 'ఉమెన్ ట్రాఫికింగ్ ' బాలకార్మిక వ్యవస్థ 'వెట్టి చాకిరి మొన్నగు సామాజిక 'ఆర్థిక సమస్యలను పరిష్కరించి జీవన భద్రత 'భరోసాకు కావలసిన సామాజిక ,'ఆర్థిక రాజకీయ వాతావరణం ప్రభుత్వాలు కలిపించాలి. సాంఘికంగ. ఆర్థికంగా మహిళలకు సాధికారిత కలిపించాలి. వయోవృద్ధులకు సాంఘిక సహాయాలు అందించడం డే సెంటర్స్ "ఓల్డ్ ఏజ్ హోమ్స్" నేలకొల్పాలి. పాఠశాలలో మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే పాఠ్యాంశాలు ప్రవేశ పెట్టాలి. మనో వికాసం మనోధైర్యం పెంచే కార్యక్రమాలలో విద్యార్థులను భాగ స్వాములను చెయ్యాలి. పనిచేసే చోట మానసిక ఆరోగ్య సంరక్షణ కొరకు "కౌన్సిలింగ్ కేంద్రాలు"నెలకొల్పి సుశిక్షితులైన వైద్య ఆరోగ్య సిబ్బందిని ఏర్పాటు చెయ్యాలి . ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకం అద్వ్యర్యములో మురికి వాడల్లో గ్రామీణ ప్రాంతాలలో ఉచిత మానసిక ఆరోగ్య శిబిరాలు ప్రభుత్వం నిర్వహించాలి.ప్రజలకు మౌలిక సదుపా యాలు గృహ వసతి 'విద్య' వైద్య 'రవాణా సౌకర్యాలు ఏర్పాటుచేసి వారిలో ఆత్మగౌరవాన్ని పెంపొందించాలి. సమాజములో ఉద్రిక్తతలు హింసాత్మక సంఘటనలు జరుగకుండ ప్రభుత్వం శాంతి భద్రతలు ' సంరక్షించే చర్యలు చేపట్టాలి.వ్యాయామము 'మెడిటేషన్ యోగఉదయం వాకింగ్ 'జాగింగ్ సైక్లింగ్ స్విమ్మింగ్' షటిల్ 'బ్యాడ్మింటన్ లాంటి క్రీడల్లో పాల్గొనాలి.పబ్లిక్ 'ప్రైవేట్ 'రంగాలలో పట్టణాలలో' గ్రామాలలో' పబ్లిక్ పార్కులను 'రిక్రియేషన్ సౌకర్యాలను ఏర్పాటు చెయ్యాలి.ప్రభుత్వం 'స్థానిక సంస్థలు విద్య సంస్థలు 'మహిళా యువజన సంఘాలు 'సామాజిక సాంస్కృతిక స్వచంద సంస్థలు' పౌరసమాజం మానసిక ఆరోగ్య అక్షాస్యత పరి వ్యాప్తికి చిత్త శుద్ది తో కృషి చేసిమానసిక ఆరోగ్యమే మహాభాగ్యము అన్నది నినాదం కాకుండా విధానంగా వర్ధిల్లాలి.నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరంసామాజిక.ఆర్థిక అధ్యయన వేదిక హైదరాబాద్

# సంక్షోభం–సామ్రాజ్యవాద వ్యూహం

**పల్లె వెలుగు మే -6**

నయా ఉదారవాద విధానాల అమలుతో ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ ముందు దారి ఇప్పుడు మూసుకుపోయింది. దీనికి కారణం ఏమిటో వివరిస్తాను. నయా ఉదారవాద విధానాల అమలులో భాగంగా సంపన్న పెట్టుబడిదారీ దేశాల నుండి పెట్టుబడి మూడవ ప్రపంచ దేశాలకు మళ్ళింది. ఇది ఆ విధానపు ఒక ప్రధాన లక్షణం. దాని వలన సంపన్న పెట్టుబడిదారీ దేశాల్లో వేతనాలు పెరగకుండా తొక్కిపెట్టడం సాధ్యపడింది. అక్కడి కార్మికులు తమ కన్నా చాలా తక్కువ స్థాయిలో వేతనాలు ఉన్న మూడవ ప్రపంచ దేశాల కార్మికులతో పోటీ పడవలసిన స్థితి ఏర్పడింది. అదే సమయంలో మూడవ ప్రపంచ దేశాలలో ప్రవేశించిన కొత్త టెక్నాలజీ ఫలితంగా అక్కడి కార్మికుల ఉత్పాదకత బాగా పెరిగింది. కాని అక్కడి నిరుద్యోగం మాత్రం కొనసాగుతూనే వచ్చింది. దీని ఫలితంగా ఆ మూడవ ప్రపంచ దేశాల కార్మికుల వేతనాలూ బాగా హీన స్థితి లోనే కొనసాగుతూ వచ్చాయి. ప్రపంచం మొత్తం మీద కార్మికుల నిజ వేతనాల్లో పెరుగుదల ఏమీ లేకపోగా, ప్రతీ చోటా ఉత్పాదకత మాత్రం పెరిగింది. దాని ఫలితంగా ఉత్పత్తి అయిన సంపదలో ఏర్పడిన మిగులులో పెట్టుబడిదారుల వాటా ప్రపంచం మొత్తం మీద పెరిగింది. ప్రతీ దేశంలోనూ పెరిగింది. కార్మికుల ఆదాయాల్లో అత్యధిక భాగాన్ని వారు వినియోగిస్తారు. అదే పెట్టుబడిదారుల లాభాలు ఎంత పెరిగినా, వారి వినియోగం అదే మోతాదులో పెరగదు. ఇప్పుడు కార్మికుల ఆదాయాల వాటా తగ్గి. పెట్టుబడిదారుల లాభాల వాటా పెరిగినందున ఉత్పత్తి అయిన సంపద చెల్లకుండా మిగిలిపోతుంది. దీనినే అధికోత్పత్తిగా ఆర్థిక వేత్తలు పరిగణిస్తారు. ఎప్పుడైతే మార్కెట్‌లో సరుకులు అమ్ముడు పోకుండా మిగిలి పోతాయో, అప్పుడు వాటి ఉత్పత్తిని తగ్గించి వేస్తారు. దాంతో ఆ మేరకు కార్మికుల ఉద్యోగాలు కూడా తగ్గిపోతాయి. నిరుద్యోగం స్థాయి పెరిగిపోతుంది. అమెరికాలో రియల్ ఎస్టేట్ బుడగ పేలిపోయినప్పటి నుంచీ (2008) ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో జరుగుతున్నది ఇదే. ఆర్థిక మాంద్య నెలకొనడం, నిరుద్యోగం స్థాయి పెరగడం–వీటిని బట్టే పెట్టుబడిదారీ వ్యవస్థ ముందు దారి మూసుకుపోయిందని నిర్ధారించలేం. ఈ ఇబ్బందులను అధిగమించడానికి ప్రభుత్వాలు ఏమీ చేయలేని స్థితిలో ఉండిపోవడాన్ని బట్టి ముందు దారి మూసుకుపోయిందని చెప్పగలం. ఇలా ఆర్థిక మాంద్యం నెలకొన్నప్పుడు, నిరుద్యోగం పెరిగిపోయినప్పుడు ప్రభుత్వాలు జోక్యం కల్పించుకునే విధానాన్ని కీన్స్ ప్రతిపాదించి వున్నాడు. అయితే ఇప్పుడు నయా ఉదారవాద విధానాల వలన ప్రభుత్వాలు అలా జోక్యం కల్పించుకోలేని స్థితిలో పడ్డాయి. స్థూల డిమాండ్‌ను పెంచడానికి ప్రభుత్వ వ్యయాన్ని పెంచాలి. ఆ అదనపు వ్యయానికి కావలసిన ఆర్థిక వనరులను బడ్జెట్‌లో ద్రవ్య లోటును పెంచడం ద్వారా కాని, సంపన్నులపై అధిక పన్నులను విధించడం ద్వారా కాని సమీకరించాల్సి వుంటుంది. అలా కాకుండా శ్రామిక ప్రజల మీద అధిక పన్నులను విధించి అదనపు ఆర్థిక వనరులను సమీకరించడానికి ప్రభుత్వం పూనుకుంటే దాని వలన స్థూల డిమాండ్ ఏమీ పెరగదు. ఉదాహరణకు: ప్రభుత్వ వ్యయాన్ని రూ.100 మేరకు పెంచాలని అనుకుంటే, అప్పుడు ఆ రూ.100 ను శ్రామిక ప్రజల మీద పన్నులు అదనంగా వేసి సమీకరించడానికి పూనుకుందనుకుందాం. ఆ శ్రామిక ప్రజలు తమ వద్దనున్న ఆదాయాలను ఎటుతిరిగీ ఖర్చు చేస్తారు. ఖర్చయిపోయే ఆ మొత్తంలోంచి పన్నులు వసూలు చేసి ప్రభుత్వం ఖర్చు చేయడం వలన స్థూల డిమాండ్ ఏమీ పెరగదు కదా. అందువలన ఆర్థిక మాంద్యమూ ఉపశమించదు, నిరుద్యోగమూ తగ్గదు. అందుచేత సంపన్నుల మీద అదనపు పన్నులు వేయడం కాని, బడ్జెట్‌లో ద్రవ్య లోటును పెంచడం కాని చేయాలి. కాని ద్రవ్య పెట్టుబడి ఈ రెండింటికీ వ్యతిరేకం. ఈ సంపన్నుల్లో ఎక్కువ భాగం ద్రవ్య పెట్టుబడి కలిగివున్నవారే ఉంటారు. ఇక్కడ ప్రభుత్వం ఒక దేశానికి సంబంధించిన జాతీయ ప్రభుత్వంగా ఉన్నప్పటికీ, అది అంతర్జాతీయ రూపం పొందిన ద్రవ్య పెట్టుబడి ఆదేశాలకు అనుగుణంగా నడుచుకోవలసిందే. అలా నడుచుకోడానికి నిరాకరిస్తే అప్పుడు దేశ ఆర్థిక వ్యవస్థ నుండి ద్రవ్య పెట్టుబడి వెంటనే సరిహద్దులు దాటి బైటకు పోతుంది. అది సంక్షోభానికి దారి తీస్తుంది. ఈ విధంగా నయా ఉదారవాద విధానమే ప్రస్తుత సంక్షోభం నుండి బైటపడేందుకు ఉన్న ఒక్కదారినీ మూసివేసింది. ఇప్పుడు సంక్షోభం ఏర్పడినదీ నయా ఉదారవాద విధానాలను అనుసరించడం వలనే. దాన్నుంచి బైట పడే దారిని మూసివేసినదీ ఆ నయా ఉదారవాద విధానాలే. ఈ సంక్షోభం నుంచి బైట



పడేందుకు ఇప్పటిదాకా పెట్టుబడిదారీ వ్యవస్థ అనుసరించిన మార్గం నయా ఫాసిజాన్ని ప్రోత్సహించడం. కార్పొరేట్–ఫాసిస్టు కూటమిని ఏర్పాటు చేసి ప్రజల దృష్టిని పక్కకు మరల్చేలా కొంతమంది ప్రజలను "పరాయివారి"గా చిత్రించి ఆ మత లేదా జాతిపరమైన మైనారిటీ ప్రజల పట్ల విద్వేష భావాన్ని రగల్చడం జరుగుతోంది. ఇలా చేయడం వలన శ్రామిక ప్రజలు చీలిపోతారు. ఆర్థిక మాంద్యం, నిరుద్యోగం చుట్టుముట్టినా గుత్తపెట్టుబడి పెత్తనాన్ని ఎదిరించే శక్తి లేనివారిగా మిగిలిపోతారు. అయితే, నయా ఫాసిస్టు శక్తులు కూడా ఆర్థిక అంశాలను ఎంతో కాలం పాటు పక్కన పెట్టలేవు. పరిస్థితి నుండి బైట పడడానికి వాటికీ ఒక ఆర్థిక ఎజెండా అవసరమౌతుంది. డొనాల్డ్ ట్రంప్ దగ్గర అటువంటి ఎజెండా స్పష్టంగా కనిపిస్తోంది. నయా ఉదారవాద సమర్ధకులు మాత్రం రకరకాల వాదనలు చేస్తున్నారు. అసలు ఆర్థిక సంక్షోభమే లేదు పొమ్మంటున్నారు. సంక్షోభానికి, ప్రపంచ వ్యాప్తంగా నయా ఫాసిస్టు శక్తులు ముందుకు రావడానికి మధ్య ఏ సంబంధమూ లేదనంటున్నారు. ట్రంప్ చేపడుతున్న చర్యలన్నీ మతి స్థిమితం లేనివాడి చర్యలుగా పరిగణిస్తున్నారు. ఇక్కడ ట్రంప్ మతి స్థిమితం ఉన్నవాడా లేడా అన్నది కానే కాదు. నయా ఉదారవాదం ముందున్న దారి మూసుకుపోయిన పరిస్థితిలో ట్రంప్ చర్యలను మనం పరిశీలించాలి. అమెరికా నయా ఉదారవాద చట్రం నుండి బైట పడిపోవాలని, కాని మూడవ ప్రపంచ దేశాలు మాత్రం ఆ చట్రం లోపలే ఇరుక్కుని ఉండిపోవాలని ట్రంప్ వ్యూహం కోరుకుంటోంది. అతగాడు సాగిస్తున్న అధిక సుంకాల దాడిలో, భారతదేశం వంటి దేశాల మీద రుద్దుతున్న వాణిజ్య ఒప్పందాలలో ఈ వ్యూహపు దాడి కనిపిస్తోంది. భారతదేశంతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందం ఫలితంగా అమెరికా భారతీయ దిగుమతుల మీద గతంలో కన్నా ఎక్కువ సుంకాలను వసూలు చేస్తుంది. కాని భారతదేశం మాత్రం అమెరికా నుండి వచ్చిపడే దిగుమతుల మీద గతం కన్నా తక్కువ రేటులో సుంకాలను వసూలు చేయవలసి వుంటుంది. అంతేకాదు, గతంలో కన్నా ఎక్కువ మోతాదులో అమెరికా నుండి నిర్దిష్ట గడువు లోపల అధిక మొత్తాల్లో సరుకులను తప్పనిసరిగా దిగుమతి చేసుకోవలసివుంటుంది. ఒకపక్క నయా ఉదారవాద సిద్ధాంతం మార్కెట్‌ను దైవంగా పరిగణించాలని, వాణిజ్యం ఎటువంటి నిబంధనలూ లేకుండా స్వేచ్ఛగా సాగాలని ప్రబోధిస్తుంది. కాని ట్రంప్ మాత్రం నయా ఉదారవాద సిద్ధాంతాన్ని ధిక్కరించి అమెరికా వరకూ తనకు నచ్చిన రీతిలో నిబంధనలు విధిస్తూ పోతున్నాడు. మనం అమెరికా నుంచి ఎంతెంత ఎప్పుడెప్పుడు దిగుమతి చేసుకోవాలో నిర్దేశిస్తున్నాడే తప్ప భారతదేశం నుండి అమెరికా కూడా అదే విధంగా ఎంతెంత దిగుమతి చేసుకోవాలో అది మాత్రం పేర్కొనడం లేదు. దానిని మాత్రం మార్కెట్‌కు వదిలివేయాలంటున్నాడు. అంటే అమెరికా వరకూ నయా ఉదారవాద సూత్రాన్ని పాటించదు కాని భారతదేశం మాత్రం పాటించి తీరవలసిందే అంటున్నాడు. ముందున్న దారి మూసుకుపోయిన పరిస్థితిలో ట్రంప్ చర్యలను మనం పరిశీలించాలి. అమెరికా నయా ఉదారవాద చట్రం నుండి బైట పడిపోవాలని, కాని మూడవ ప్రపంచ దేశాలు మాత్రం ఆ చట్రం లోపలే ఇరుక్కుని ఉండిపోవాలని ట్రంప్ వ్యూహం కోరుకుంటోంది. అతగాడు సాగిస్తున్న అధిక సుంకాల దాడిలో, భారతదేశం వంటి దేశాల మీద రుద్దుతున్న వాణిజ్య ఒప్పందాలలో ఈ వ్యూహపు దాడి కనిపిస్తోంది. భారతదేశంతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందం ఫలితంగా అమెరికా భారతీయ దిగుమతుల మీద గతంలో కన్నా ఎక్కువ సుంకాలను వసూలు చేస్తుంది. కాని భారతదేశం మాత్రం అమెరికా నుండి వచ్చిపడే దిగుమతుల మీద గతం కన్నా తక్కువ రేటులో సుంకాలను వసూలు చేయవలసి వుంటుంది. అంతేకాదు, గతంలో కన్నా ఎక్కువ మోతాదులో అమెరికా నుండి నిర్దిష్ట గడువు లోపల అధిక మొత్తాల్లో సరుకులను తప్పనిసరిగా దిగుమతి చేసుకోవలసివుంటుంది. ఒకపక్క నయా ఉదారవాద సిద్ధాంతం మార్కెట్‌ను దైవంగా పరిగణించాలని, వాణిజ్యం ఎటువంటి నిబంధనలూ లేకుండా స్వేచ్ఛగా సాగాలని ప్రబోధిస్తుంది. కాని ట్రంప్ మాత్రం నయా ఉదారవాద సిద్ధాంతాన్ని ధిక్కరించి అమెరికా వరకూ తనకు నచ్చిన రీతిలో నిబంధనలు విధిస్తూ పోతున్నాడు. మనం అమెరికా నుంచి ఎంతెంత ఎప్పుడెప్పుడు దిగుమతి చేసుకోవాలో నిర్దేశిస్తున్నాడే తప్ప భారతదేశం నుండి అమెరికా కూడా అదే విధంగా ఎంతెంత దిగుమతి చేసుకోవాలో అది మాత్రం పేర్కొనడం లేదు. దానిని మాత్రం మార్కెట్‌కు వదిలివేయాలంటున్నాడు. అంటే అమెరికా వరకూ నయా ఉదారవాద సూత్రాన్ని పాటించదు కాని భారతదేశం మాత్రం పాటించి తీరవలసిందే అంటున్నాడు. ఇలా ఒప్పందాలను రుద్దడం వెనుక లక్ష్యం ఏమిటి? భారతదేశం నుండి, తక్కిన మూడవ ప్రపంచ దేశాల నుండి కొన్ని రకాల ఉత్పత్తి కార్యకలాపాలను తిరిగి అమెరికాకు తరలించుకుపోవడమే లక్ష్యం. అప్పుడు అమెరికాలో ఆర్థిక మాంద్యం తగ్గి దానితోబాటు నిరుద్యోగమూ తగ్గుతుంది. మరొకవిధంగా చెప్పాలంటే ట్రంప్ ఈ వాణిజ్య ఒప్పందాల ద్వారా తన దేశంలోని ఆర్థిక మాంద్యాన్ని, అధిక నిరుద్యోగాన్ని మూడవ ప్రపంచ దేశాలకు ఎగుమతి చేస్తున్నాడు! ఇటువంటి అసమాన ఒప్పందాలు గతంలో వలస పాలనా కాలంలో జరిగేవి. అందుచేత ట్రంప్ ఇప్పుడు తీసుకుంటున్న చర్యలు మనకు మళ్ళీ గత కాలపు వలస పాలనను తలపిస్తున్నాయి. మళ్ళీ ప్రపంచాన్ని తమ వలసాధిపత్యం కిందకు తెచ్చుకోడానికి సామ్రాజ్యవాదం ప్రయత్నిస్తోంది. మూడవ ప్రపంచంలో ఉన్న ఖనిజ నిక్షేపాలను, ముఖ్యంగా చమురు నిక్షేపాలను తమ అదుపు లోకి తెచ్చుకోడానికి ఇప్పుడు అమెరికా ప్రయత్నిస్తోంది. రెండవ ప్రపంచ యుద్ధం అనంతరం రాజకీయంగా మూడవ ప్రపంచ దేశాలు వలస పెత్తనం నుంచి విముక్తి పొందగలిగాయి. ఆ తర్వాత ఆ దేశాలు తమ తమ దేశాల్లోని సహజ వనరుల మీద కూడా సామ్రాజ్యవాదుల పెత్తనం లేకుండా చేయడానికి పూనుకున్నాయి. ఆ క్రమంలో అవి విజయం సాధించడానికి ఆనాడు సోవియట్ యూనియన్ ఉనికిలో ఉండడం చాలా వరకూ దోహదం చేసింది. నయా ఉదారవాదం ఈ క్రమాన్ని తిరగదోడేందుకు పూనుకుంది. ఇప్పుడు ట్రంప్ ఈ తిరగదోడే ప్రక్రియను పూర్తి చేయడానికి వ్యూహం పన్నాడు. ప్రపంచంలో రెండవ అతి పెద్ద చమురు నిక్షేపాలు ఉన్న వెనిజులా మీద అమెరికా చేసిన దాడి, ఆ తర్వాత ఇప్పుడు ఇరాన్ మీద దాడి ఆ వ్యూహంలో భాగమే. అంతర్జాతీయ న్యాయ సూత్రాలను, నియమ నిబంధనలను అమెరికా ఎందుకు ఉల్లంఘిస్తోందో అర్థం కావాలంటే ఈ వ్యూహం బోధపడాలి. ఇప్పుడు ఉనికిలో ఉన్న అంతర్జాతీయ నిబంధనల పరిధిలో కూడా మూడవ ప్రపంచ దేశాలను మళ్ళీ తమ వలసలుగా మార్చివేయడానికి అవకాశాలు ఉన్నాయి. కాని, ఇప్పుడు సామ్రాజ్యవాదం ముందు, ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ ముందున్న దారి మూసుకుపోయిన పరిస్థితిలో సంపన్న పెట్టుబడిదారీ దేశాల వరకు నయా ఉదారవాద చట్రం నుంచి బైటపడి, అదే సమయంలో మూడవ ప్రపంచ దేశాలను అదే చట్రంలో మరింత గట్టిగా బిగించి ఉంచాలంటే మాత్రం అంతర్జాతీయ నియమ నిబంధనలను అతిక్రమించి వ్యవహరించడం సామ్రాజ్యవాదానికి తప్పనిసరి. ప్రస్తుత సంక్షోభ పరిస్థితి నుండి బైట పడడానికి అందరికీ ప్రయోజనకరంగా ఉండే పరిష్కారాన్ని సూచించలేకపోవడం సామ్రాజ్యవాదపు బలహీనతను తెలియజేస్తోంది. ప్రజలందరి జీవన పరిస్థితులను మెరుగు పరుస్తామన్న హామీని కూడా ఇవ్వలేని పరిస్థితిలోకి పెట్టుబడిదారీ వ్యవస్థ పడిపోయింది. కొన్ని దేశాలు సంక్షోభం నుంచి బైట పడాలంటే మరికొన్ని దేశాలు మరింత సంక్షోభంలో కూరుకు పోవలసిందేనని సామ్రాజ్యవాద వ్యూహం ప్రకటిస్తోంది. మరి ఇటువంటి అసమాన వాణిజ్య ఒప్పందాలకు, ఒత్తిళ్ళకు మూడవ ప్రపంచ దేశాల ప్రభుత్వాలు ఎందుకు తలొగ్గుతున్నాయి? అటువంటి ఒప్పందాలు మళ్ళీ మనల్ని వలసపాలన లోకి తీసుకుపోతాయని తెలిసినా ఎందుకు అంగీకరిస్తున్నాయి? ఈ ఒప్పందాల వలన మూడవ ప్రపంచ దేశాలలోని శ్రామిక ప్రజలు, చిన్న ఉత్పత్తిదారులు (రైతులు, చేతివృత్తిదారులతో సహా) చిన్న పెట్టుబడిదారులు సైతం నష్టపోతారు కాని అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడితో సన్నిహితంగా పెనవేసుకుపోయిన గుత్త పెట్టుబడిదారీ కార్పొరేట్లు మాత్రం నష్టపోరు. పైగా వారికి ఎంతో కొంత ప్రయోజనం కూడా కలగవచ్చు. మూడవ ప్రపంచ దేశాల్లోన్ని ప్రభుత్వాలు, ముఖ్యంగా నయా ఫాసిస్టు శక్తులు అధికారంలో ఉన్న చోట్ల పని చేసేది ఈ గుత్త పెట్టుబడిదారీ కార్పొరేట్ల కోసం మాత్రమే. సామ్రాజ్యవాదుల నుంచి విముక్తి పొందడానికి పోరాడిన ఐక్య సంఘటనలో భాగంగా ఉండిన ఈ గుత్త పెట్టుబడి దారులు లేకుండా స్వేచ్ఛగా సాగాలని ప్రబోధిస్తుంది .

## చిత్రకళా ప్రతిభకు వేదిక ఎయు

**ఎంవిపి.కాలనీ : పల్లె వెలుగు మే -6**



ఆంధ్ర విశ్వకళా పరిషత్ పేరుకు తగ్గట్టుగానే కళలకు స్థానంగా నిలచింది. దశాబ్దాలుగా భాష, సాహిత్యం, శాస్త్ర, సాంకేతిక రంగాలతో సమానంగా కళలకు ప్రాధాన్యత కల్పిస్తూ ముందుకు వెళుతోంది. దీనిలో ప్రధానమైన విభాగాలలో ఒకటైన చిత్రకళా విభాగం జాతీయ, అంతర్జాతీయ కళాకారులను తీర్చిదిద్ది అందించింది. 1977లో తొలిబ్యాచ్ నుంచి నేటి వరకు చిత్రకళా విభాగంలో చదువుకున్న విద్యార్థులు తీర్చిద్దిన చిత్ర, శిల్ప కళా ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంటోంది. బీచ్‌రోడ్డులోని ఎయు కన్వెన్షన్ సెంటర్ వేదికగా నిర్వహిస్తున్న శతాబ్ధి వారోత్సవాలలో ఎయు చిత్రకళా విభాగం విద్యార్థులు, పూర్వవిద్యార్థులు, ఆచార్యుల చిత్ర, శిల్ప కళా ప్రదర్శనను ముఖ్య అతిథి, ప్రముఖ చిత్రకారులు ఆచార్య జి.రవీందర్‌రెడ్డి ప్రారంభించారు. ఎయు విసి ఆచార్య జిపి.రాజశేఖర్, విశ్రాంత ఆచార్యులు ఆచార్య వి.రమేష్, మయూఖ కుమారిదేవి, విభాగ ఆచార్యులు శిష్ట శ్రీనివాస్, విభాగాధిపతి డి.సింహాచలం తదితరులు పాల్గొన్నారు. అనంతరం చిత్రకళా ప్రదర్శనను అతిథులు తిలకించి అభినందించారు. ప్రదర్శనలో భాగంగా డ్రాయింగ్, పెయింటింగ్, శిల్పాలు తీర్చిద్దిన విధానం అందరినీ ఆకట్టుకున్నాయి. ఆయిల్ పెయింట్, ప్రింట్, దారు శిల్పాలు, పిఒపి, ఇత్తడి, మౌల్డ్‌లో తయారుచేసిన శిల్పాలు ప్రకృతిని, సామాజిక పిరిస్థితులు, మానవ ఆలోచనలకు ప్రతిరూపాలుగా నిలిచాయి. ప్రతీ చిత్రం, శిల్పం వెనుక దాగివున్న ఆలోచనలు వాటిని తయారుచేసిన, తీర్చిదిద్దిన విద్యార్థులు వివరించిన విధానం ఎంతో ఆకట్టుకుంది. కళాభిమానులకు, చిత్రకళాభిరుచి కలిగిన వారికి ఈ ప్రదర్శన ఎంతో ప్రత్యేకంగా నిలుస్తోంది. ఈ నెల 27వ తేదీ వరకు నిర్వహించే ఈ ప్రదర్శన నగరవాసులు తిలకించాలని విభాగాధిపతి ఆచార్య సింహాచలం సూచించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, ఎల్‌జి ఇండియా సిఎస్ఆర్ సంగ్ యున్ కిమ్ తదితరులు పాల్గొని ప్రదర్శనను తిలకించారు.

## 10న సమ్మెను జయప్రదం చేయాలి

**గాజువాక : పల్లె వెలుగు మే -6**



జివిఎంసి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 21వ తేదీన చేపట్టే సమ్మెను జయప్రదం చేయాలని జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ప్రధాన కార్యదర్శి గొలగాని అప్పారావు కార్మికులకు పిలుపునిచ్చారు. గాజువాక సిఐటియు కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ పిలుపుమేరకు ఈ సమ్మె చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల పెండింగ్ సమస్యలు, రిటైర్మెంట్, డెత్ పోస్టుల భర్తీ చెయ్యాలని, జివిఎంసి కమిషనర్‌తో అధికారుల సమక్షంలో మినిట్స్ ఒప్పందం అంశాలు అమలు చేయాలని కోరుతూ సమ్మె చేయనున్నట్లు తెలిపారు. జివిఎంసిలో పనిచేస్తున్న కాంట్రాక్టు/ అవుట్ సోర్సింగ్ వర్కర్లు, క్లాప్ ఆటో డ్రైవర్లు, లోడర్లు, డే అండ్ నైట్ మాఫింగ్ వర్కర్లు, డైలీ వర్కర్లు అందరూ పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో గొల్ల రాము, ఒమ్మి సురేష్, ఎన్.రాజు, మీనాక్షి, చిన్నమ్మలు, మంగ, కుమారి, పద్మ, సూరమ్మ, చిన్నారావు, సూరిబాబు, అప్పన్న, విజరు, ఈశ్వరరావు, నామన అప్పారావు పాల్గొన్నారు.

## అవకాశాలను మహిళలు అందిపుచ్చుకోవాలి

**ఎంవిపి.కాలనీ : పల్లె వెలుగు మే -6**



అవకాశాలను మహిళలు అంది పుచ్చుకోవాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ధి ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఎయు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాల, డాక్టర్ దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా అధ్యయన కేంద్రం సంయుక్తంగా నిర్వహించిన ఎర్లీ విమెన్ రిజర్వేషన్ ఇన్ పార్లమెంట్ నిపుణుల చర్చ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అమెరికన్ కార్నర్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా దుర్గబాయి దేశ్‌ముఖ్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా రాయపాటి శైలజ మాట్లాడుతూ, నిర్ణయాధికారం మహిళలకు రావాలన్నారు. మహళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశ పెట్టడం, బలోపేతం చేయడం ఎంతో అవసరమన్నారు. ప్రభుత్వాలు, మహిళలకు సామర్థ్యాలు ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో అవకాశాలను పొందలేకపోతున్నారన్నారు. మహిళలు సంతకాలకే పరిమితం కారాదని, నిర్ణయాలను తీసుకోవడం, అమలు చేయడంలో భాగం కావడం ఎంతో అవసరమన్నారు. ఎయు విసి ఆచార్య జిపి.రాజశేఖర్ మాట్లాడుతూ, మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించాలన్నారు. గ్రామస్థాయి నుంచి రిజర్వేషన్లను సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. నిపుణులు మహిళా బిల్లుపై తమ అభిప్రాయాలు, అమలుపై తమ ఆలోచనలను పంచుకోవాలని, వాటిని నివేదిక రూపంలో తయారుచేసి అందించడం జరుగుతుందన్నారు. అనంతరం నిర్వహించిన ప్యానెల్ చర్చలో మాజీ ఎమ్మెల్యే పిన్నింటి వరలక్ష్మి, సిటియు ఎపి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.శ్రీదేవి, డాక్టర్ టి.వసుధ, డాక్టర్ సిపి నందిని, ఆచార్య ఎన్.నిర్మల, రాణి దేవళ్ల, డాక్టర్ ప్రియాంక గంగరాపు తదితరులు తమ అభిప్రాయాలు పంచుకున్నారు. ప్యానల్ చర్చకు ఎయు న్యాయ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె.సీతామాణిక్యం మోడరేటర్‌గా వ్యవహరించగా, మహిళా అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య ఎ.పల్లవి అతిథులకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎయు ఆచార్యులు, మహిళలు పాల్గొన్నారు.

# మే డే వారోత్సవాల్లో రక్తదాన శిబిరం




రక్తదానంతో ప్రాణ దాతలు కండి

విశాఖ కలెక్టరేట్ : పల్లె వెలుగు మే 6

ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే వారోత్సవాలు లో భాగంగా బుధవారం జగదాంబ వద్ద గల మదర్ బ్లడ్ బ్యాంక్ లో డిఫెన్స్ కోఆర్డినేషన్ కమిటీ, సిఐటియు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో సుమారు 50 మంది రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిఫెన్స్ కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ రెడ్డి వెంకటరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి కుమార్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మే డే సందర్భంగా ఆటల పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు రక్తదాన శిబిరాలు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ 140వ మేడే సందర్భంగా కార్మిక హక్కుల రక్షణ కోసం భవిష్యత్తులో పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మికుల పోరాడే సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మికులను బానిసలుగా చేస్తుందన్నారు. మే డే అమరవీరుల ప్రాణ త్యాగాల స్ఫూర్తితో 8 గంటల పని దినం కోసం, ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ కోసం, ఉద్యోగ భద్రత కోసం, కనీస వేతనాలు అమలు కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం దేశంలోనూ రాష్ట్రంలోనూ యాజమాన్యాలకు కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా ఉండే ప్రభుత్వాలు ఉన్నాయని, కార్మికులను ఏ హక్కులు లేని బానిసలుగా చేస్తున్నారన్నారు. సిఐటియు కార్మిక హక్కుల పరిరక్షణతో పాటు కార్మికుల్ని ఐక్యశీ చేయడం, సేవా కార్యక్రమాలు నిర్వహించడం చేస్తుందన్నారు. అందులో భాగంగానే రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్ తో పాటు మెమొంటో ఇచ్చి అభినందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ బ్లడ్ బ్యాంక్ చైర్మన్ కిరణ్ కుమార్, వెంకటేష్ లతోపాటు డిఫెన్స్ కోఆర్డినేషన్ కమిటీ నాయకులు అరుణ్ కుమార్,శ్రీనివాసరావు, శేఖర్, నాగార్జున, రాజేష్, కాసిం,స్వామి, నారాయణ,మోహన్, దేవుడు బాబు,సుదర్శన్, పాండే, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా వాడకంపై నిఘా రాష్ట్రాలకు కేంద్రం ఆదేశం

ఎపిలో మొదలైన తనిఖీలు గతేడాది కంటే ఎక్కువ అమ్మిన వారిపై చర్యలు

రైతులు, డీలర్లపై వేధింపులు

అమరావతి ప్రత్యేక ప్రతినిధి-: పల్లె వెలుగు మే 6

రాష్ట్రంలో యూరియా, డిఎపి వినియోగంపై నిఘాకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. గతేడాది కంటే ఈ ఏప్రిల్‌లో అధికంగా ఎరువులను అమ్మిన డీలర్లతో పాటు వాటిని కొనుగోలు చేసిన రైతుల పూర్తి వివరాలను సేకరించాలని కోరింది. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు చేపట్టాలని సూచించింది. వీలైన మేరకు యూరియా, డిఎపి వినియోగాన్ని తగ్గించేందుకు రాష్ట్రాలకు కేంద్రం ఈ ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. ఎరువులపై సబ్సిడీలను తగ్గించుకొనేందుకు నిరుడు రాష్ట్రాలకు టార్గెట్లు పెట్టింది. వాడకాన్ని తగ్గించిన వారికి పలు ప్రోత్సాహకాలు ఇస్తామంది. పిఎం ప్రణామ్ అనే పథకాన్ని చూపించింది. నానో యూరియా, నానో డిఎపి, ప్రకృతి, సేంద్రీయ వ్యవసాయం పల్లవి ఎత్తుకుంది. తాజాగా ఎరువులపై నిఘాకు కేంద్రం చెబుతున్నదిడ సబ్సిడీ యూరియా రైతుల పేరిట వ్యవసాయేతర కార్యక్రమాలకు, పరిశ్రమలకు అక్రమంగా దారి మళు తోందని, దానిని అరికట్టేందుకేనని సమర్థించుకుంటోంది. కేంద్రం ఆదేశాలొచ్చాయో లేదో, రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఎరువులపై నిఘాను తీవ్రతరం చేసింది. వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్, పరిశ్రమలు, పౌరసరఫరాలు, ఇంటెలిజెన్స్ విభాగాలను రంగంలోకి దించింది. దేశాలకు, పరిశ్రమలకు సబ్సిడీ ఎరువులు అక్రమంగా దారి మళ్లకుండా నిఘా పెట్టాల్సింది పోయి 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి మాసం ఏప్రిల్‌లో గతేడాది కంటే ఎక్కువ ఎరువులను విక్రయించిన డీలర్ల దుకాణాలను వివిధ ప్రభుత్వ విభాగాలు తనిఖీలు చేస్తున్నాయి. అక్కడితో ఆగకుండా ఉన్నపళాన లైసెన్స్‌లను రద్దు చేస్తున్నాయి. ఈ చర్యలు సరిహద్దు జిల్లాల్లో ఎక్కువగా జరుగుతున్నాయి. ఇప్పటికే కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పదుల సంఖ్యలో డీలర్లపై కేసులు నమోదు చేయడంతో పాటు లైసెన్స్‌లు రద్దు చేసినట్లు తెలిసింది. చిత్తూరు, తిరుపతి, అనంతపురం, శ్రీసత్యసాయి, ఎన్‌టిఆర్, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లో నిఘా కొనసాగుతున్నట్లు సమాచారం. నిఘా పేరిట తమపై ప్రభుత్వం విరుచుకుపడటంపై డీలర్లు ఆందోళన చెందుతున్నారు. నిబంధనల ప్రకారం ఆధార్ ఉన్న ఏ రైతుకైనా డీలర్లు డిబిటి కోసం ఏర్పాటు చేసిన ఇ-పోస్ యంత్రాలలో ఎరువులు అమ్మవచ్చని, కానీ గతం కంటే ఎక్కువ ఎందుకు



అమ్మారంటూ వేధింపులకు గురి చేస్తున్నారని వాపోతున్నారు.(రైతులపైన కూడా.. యూరియా, డిఎపి ఎరువులను ఏప్రిల్‌లో కొనుగోలు చేసిన రైతుల వివరాలను ప్రభుత్వం సేకరిస్తోంది. తరచు ఎరువులను కొనుగోలు చేస్తున్న వ్యక్తులను విచారిస్తున్నోంది. ఏ డీలర్ వద్ద నుంచి వాటిని కొనుగోలు చేశారు, ఎక్కడికి తీసికెళ్లారు, ఏ పంటలకు వాడారు, వేరే వైపు ఏమైనా తరలించారా.. అనే సమాచారాన్ని రాబడుతున్నారు. సరైన సమాచారం ఇవ్వని రైతులపై చర్యలకు సైతం వెనకాడట్లేదు. సెంటర్ చెబుతున్నదిదీ రాయితీపై రైతులకు అందించే ఎరువులను 15 రకాల పరిశ్రమల్లో వాడుతున్నారు. యాడ్ బ్లూ, ప్లైవుడ్, పశు వుల దాణా, మిల్క్ యూనిట్లు తదితరాల్లో వినియోగిస్తున్నారు. నిబంధనల ప్రకారం పరిశ్రమల్లో సబ్సిడీ ఎరువుల వాడకం నిషేధం. పరిశ్రమల్లో వాడే యూరియాను టెక్నికల్ గ్రేడ్‌గా, పంటలకు వ్యవసాయ గ్రేడ్‌గా పేర్కొంటారు. సబ్సిడీపై ఇచ్చే వ్యవసాయ గ్రేడ్ యూరియా కిలో 6 రూపాయలకు లభిస్తుంది. అదే టెక్నికల్ గ్రేడ్ అయితే కిలో ధర రూ.65 వరకు ఉంది. అందుకే సబ్సిడీ యూరియా పక్కదారి పడుతోందన్నది కేంద్రం వాదన. అలాగే ఎరువుల రవాణా నిబంధనల ప్రకారం ఒక రాష్ట్రానికి, అందులో ఒక జిల్లాకు కేటాయించిన ఎరువులను వేరే జిల్లాలకు, రాష్ట్రాలకు తరలించడం నిషేధం. అలా కూడా సబ్సిడీ ఎరువులు దారి మళ్లుతున్నాయని, రాయితీ దుర్వినియోగం అవుతోందని కేంద్రం చెబుతోంది. కాగా సబ్సిడీలను తగ్గించుకునేందుకే కేంద్రం ఇటువంటి సాకులు చెబుతోందని, అక్రమార్కులపై కాకుండా డీలర్లను, రైతులను వేధింపులకు గురి చేయడం పక్కాగా ఎరువుల వాడకాన్ని, సబ్సిడీలను తగ్గించుకునే ఎత్తుగా కనిపిస్తోందని పలువురు విశ్లేషిస్తున్నారు.

# మామిడి రైతులను ఆదుకోండి -సిపిఐ నేతల విజ్ఞప్తి

తవణంపల్లి (చిత్తూరు) : పల్లె వెలుగు మే 6

అకాల వర్షాలు, బలమైన గాలుల ధాటికి తీవ్రంగా నష్టపోయిన మామిడి రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. చిత్తూరు జిల్లా తవణంపల్లి మండలం అరగొండ గ్రామంలోని రైతు వేణుగోపాల్ నాయుడుకు చెందిన మామిడి తోటను బుధవారం సిపిఐ బృందం పరిశీలించింది. ప్రకృతి ప్రకోపానికి నేలపాలైన మామిడి కాయలను చూసి నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజు, సహాయ కార్యదర్శి శివారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మునిరత్నం నాయుడు మాట్లాడుతూ. గత రెండు రోజులుగా వీచిన బలమైన గాలులకు జిల్లాలోని అనేక మండలాల్లో మామిడి తోటలు దారుణంగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా తవణంపల్లి, ఐరాల, యాదమరి, బంగారుపాళెం, వెంకటగిరికోట, పలమనేరు, పూతలపట్టు, పెనుమూరు, కార్వేటినగరం, గంగాధరనెల్లూరు తదితర మండలాల్లో వందలాది ఎకరాల్లో మామిడి కాయలు నేలరాలాయని వివరించారు. దాదాపు 30 శాతం పంట నేలపాలైందని, కనీసం రాలిన కాయలనైనా అమ్ముకుందామనుకుంటే మార్కెట్‌లో వ్యాపారులు సిండికేట్‌గా మారి కిలో కేవలం ఒక రూపాయికి మాత్రమే కొనుగోలు చేయడం అత్యంత దారుణమని వారు మండిపడ్డారు. ఇది రైతులను నిలువునా ముంచడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.



పెట్టుబడి కూడా తిరిగిరాని స్థితిలో ఉన్న రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం తక్షణమే ఎన్యూమరేషన్ నిర్వహించి, నష్టపరిహారం చెల్లించాలని నేతలు విజ్ఞప్తి చేశారు. గాలివానకు రాలిన కాయలకు మద్దతు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్, డీహెచ్‌పీఎస్ నాయకులు గజేంద్రబాబు, మామిడి రైతులు విజయ్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. తమ గోడును విన్నవించుకున్న రైతులు, ప్రభుత్వం స్పందించకపోతే తాము కోలుకోలేని విధంగా నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేశారు.

# గ్రంథాలయానికి రూ.15 వేలతో పుస్తకాలు




మాచర్ల : పల్లె వెలుగు మే 5

పట్టణానికి చెందిన నవోదయ సైకిల్ షోరూం యజమాని కటకం శేషగిరిరావు చేపడుతున్న సేవా కార్యక్రమాలు అమూల్యమైనవని ప్రముఖ వైద్యులు డాక్టర్ కొండవీటి రామకోటయ్య అన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులు, నిరుపేద విద్యార్థులకు ఉపయోగపడే విధంగా రూ.15 వేల విలువైన పుస్తకాలను మాచర్ల పట్టణ గ్రంథాలయానికి శేషగిరిరావు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ రామకోటయ్య మాట్లాడుతూ శేషు తన తండ్రి విశ్వనాథం జ్ఞాపకార్థం ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు వీల్‌చైర్లు, కుర్చీలు, బెంచీలు అందించడం, గ్రంథాలయాలకు పుస్తకాలు అందించడం, మజ్జిక కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి అవసరమైన ప్లేట్లు, గ్లాసులు అందించడం వంటి అనేక ప్రజాహిత కార్యక్రమాలు శేషు నిర్వహిస్తున్నారని తెలిపారు. గ్రంథాలయ అధికారి మాచర్ల మెర్సీ మాట్లాడుతూ ప్రతిరోజూ గ్రంథాలయానికి వచ్చే విలేకరి రమేష్ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారి ఇబ్బందులను గమనించి పుస్తకాల అవసరాన్ని గుర్తించి తన స్నేహితుడు శేషుకు తెలియజేయడంతో, ఆయన స్పందించి పుస్తకాలు అందజేశారని తెలిపారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఇఒ వి.నాగయ్య, జనవిజ్ఞాన వేదిక నాయకులు కె.ఆదినారాయణ, రచయిత పి.సతీష్‌బాబు, రిటైర్డ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు జి.కిరీటిరెడ్డి, వాసవి క్లబ్ చైర్మన్ ఒ.చెన్నకేశవరావు, మాజీ కౌన్సిలర్ ఎం.సుందరరావు, చినాలాలూ సాహెబ్ మాట్లాడుతూ గ్రంథాలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని, అవసమైన సదుపాయాలు సమకూర్చేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కిషోర్, కె.నాగేశ్వరరావు, యాకోబు, రమేష్, ఆర్.కృష్ణ పాల్గొన్నారు.

# స్విమ్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

టిటిడి పరిపాలన భవనం వద్ద ధర్నా లో సిహెచ్ నర్సింగరావు



తిరుపతి బ్యూరో : పల్లె వెలుగు మే 5

రెండేళ్లుగా తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసండ అధికారుల చుట్టూ, కార్యాలయాల చుట్టూ ఉ కాళ్లు అరిగేలా పొట్ట చేత పట్టుకొని తిరుగుతున్న స్విమ్స్ కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, చైర్మన్ బిఆర్ నాయుడు ముందుకు రావాలని, వారు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నర్సింగరావు డిమాండ్ చేశారు. తిరుపతి నగరం కపిల్ తీర్థం రోడ్డులోని టిటిడి పరిపాలన భవనం ఎదుట స్విమ్స్ కార్మికులు మంగళవారం పెద్ద ఎత్తున ధర్నా చేశారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ అధికారులు తమను శానిటేషన్ హోదా నుంచి తప్పించి వార్డు బాయ్ లుగా గుర్తించాలని చేస్తున్న పోరాటాన్ని పట్టించుకోకపోవడం దారుణమన్నారు. తాము చేస్తున్న పోరాటం న్యాయమైనదని ప్రస్తుత కలెక్టర్, ఎస్పీ, ఆర్డిఓ, స్విమ్స్ డైరెక్టర్ ఎనిమిది విభాగాల ఉన్నతాధికారులు ప్రకటించారని, మూడు నెలల్లో సమస్యను పరిష్కరిస్తామని, వేతనాలు పెంచుతామని, శానిటేషన్ హోదాను రద్దు చేస్తామని హామీని ఇచ్చారని గుర్తు చేశారు. పది నెలలు పూర్తవుతున్నా అమలు చేయకపోవడంతో అనివార్యమై గత 68 రోజులుగా ఎర్రటి ఎండల్లో రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నారని అన్నారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి మాట్లాడుతూ నాలుగు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామన్న ఇఒ సైతం కార్మికుల గోడును పట్టించుకోవడం లేదన్నారు. ఈ నెల 6వ తేదీన జరిగే బోర్డు సమావేశంలోనైనా ఈ సమస్యకు ముగింపు పలకాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి.సుబ్రహ్మణ్యం, ఎస్.జయచంద్ర, మాధవ్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అదే సస్పెన్స్ -చీలిక దిశగా ఎఐడిఎంకె

**మ్యాజిక్ ఫిగర్ లేదంటూ విజయ్‌కు తమిళనాడు గవర్నర్ తిరస్కరణ**

**మద్దతు ప్రకటించిన కాంగ్రెస్**

**చెన్నయ్ :**

ప్రభుత్వ ఏర్పాటు విషయంలో తమిళనాట సస్పెన్స్ కొనసాగుతోంది. టివికె అధినేత విజయ్ చేస్తున్న కసరత్తు బుధవారం రాత్రికికూడా ఒక కొలిక్కి రాలేదు. వివిధ పార్టీలతోనూ, నూతనంగా ఎన్నికైన ఎంఎల్ఏలతోనూ ఆయన మంతనాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఐదుగురు సభ్యులున్న కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించినప్పటికీ ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సంఖ్యాబలం విజయ్‌కు లభించలేదు. తాము సెక్యులర్ ఫ్రంట్‌లోనే కొనసాగతామని వామపక్ష పార్టీల నేతలు ప్రకటించారు. విసికె పార్టీ కూడా అదేబాటన నడుస్తోంది. దీంతో కాంగ్రెస్ ఇచ్చిన మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అనుమతివ్వాలని, రెండు వారాల్లో సంఖ్యాబలాన్ని నిరూపించుకుంటానంటూ విజయ్ చేసిన విజ్ఞప్తిని తమిళనాడు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ తిరస్కరించారు. దీంతో నేడు (గురువారం) తలపెట్టిన ప్రమాణస్వీకార కార్యక్రమం రద్దయింది. మరోవైపు ఎఐడిఎంకెలో భారీ చీలిక రానుందన్న వార్తలు కలకలం రేపుతున్నాయి. గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరుతూ మంగళవారం నాడే విజయ్ లేఖ రాసిన సంగతి తెలిసిందే. కేరళ నుండి బుధవారం మధ్యాహ్నం చెన్నైకు వచ్చిన గవర్నర్ సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో విజయ్‌ను కలిశారు. ఈ భేటీలో ప్రభుత్వ ఏర్పాటుకు విజయ్ చూపిన సంఖ్యాబలంపై గవర్నర్ సంతృప్తి వ్యక్తం చేయలేదు. 'ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి టివికెకు తగినంత సంఖ్యాబలం లేదని గవర్నర్ భావిస్తున్నారు' అని లోక్‌భవన్ వర్గాలు తెలిపాయి. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 118 మంది సభ్యుల సంఖ్యాబలం సమకూరిన తరువాతే రావాలని గవర్నర్ సూచించినట్లు టివికె వర్గాలు తెలిపాయి. దీంతో విజయ్ ప్రమాణ స్వీకారం ఎప్పుడుంటుందన్న విషయంలో సందిగ్ధత నెలకొంది. స్టాలిన్‌తో సిపిఎం నేతల భేటీ డిఎంకె అధినేత స్టాలిన్‌ను సిపిఎం నేతలు బుధవారం ఉదయం ఆయన నివాసంలో కలిశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి.షణ్ముగం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె కనగరాజ్, నూతనంగా ఎన్నికైన ఎంఎల్ఏలు ఆర్ చెల్లస్వామి, టి లత స్టాలిన్‌ను కలిశారు. ఈ భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన షణ్ముగం పలు ప్రశ్నలకు జవాబిచ్చారు. డిఎంకె నేతృత్వంలోని సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయెన్స్‌లోనే తాము కొనసాగుతున్నట్లు ఆయన చెప్పారు. బిజెపి-ఎఐడిఎంకె కూటమిని ఎన్నికలలో ప్రజలు తిరస్కరించారని అన్నారు. బిజెపిని తమిళనాడు ప్రజలు పూర్తిగా తిరస్కరించడం ఆహ్వానించదగ్గ పరిణామమని అన్నారు. అయితే హంగ్ అసెంబ్లీ ఏర్పడుతుందని తాము



ఊహించలేదని, సెక్యులర్ అలయెన్స్ పూర్తి మెజార్టీ సాధిస్తుందనే భావించామని ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు. నూతన ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించి టివికెనే నిర్ణయం తీసుకోవాల్సిఉందన్నారు. టివికెతో తాము ఇప్పటి వరకు ఎటువంటి చర్చలు జరపలేదని, మీడియాలో వస్తున్న వార్తలు ఊహాగానాలేనని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కొనసాగుతున్న నేపథ్యంలో సెక్యులర్ శక్తుల మధ్య ఐక్యత ఎంతో అవసరమని చెప్పారు. ఎఐడిఎంకెలో ముసలం! మరోవైపు ఎఐడిఎంకె నుండి పెద్ద సంఖ్యలో ఎంఎల్ఏలు విజయ్‌కు మద్దతు తెలపనున్నారన్న వార్తలు చర్చనీయాంశంగా మారాయి. ఎఐడిఎంకెకు చెందిన 30 నుండి 35 మంది ఎంఎల్ఏలు ఎఐడిఎంకె నేత రాజ్యసభ ఎంపి షణ్ముగమ్ నివాసానికి వెళ్లి ఆయనతో చర్చలు జరిపినట్లు సమాచారం. టివికెకు మద్దతిచ్చేలా పార్టీ ప్రధాన కార్యదర్శి పళనిస్వామిని ఒప్పించాలని ఈ సమావేశంలో వారు కోరినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం జరగాల్సిన ఎఐడిఎంకె శాసనసభ పక్ష సమావేశాన్ని పళనిస్వామి వాయిదావేశారు. మరోవైపు టివికె నేతలు కూడా పళనిస్వామితో మాట్లాడుతున్నట్లు వార్తలు వచ్చాయి. అధిష్టానం నుండి సానుకూల నిర్ణయం రాకపోతే, పార్టీని చీల్చిఅయినా విజయ్‌కు మద్దతు తెలపాలని ఎఐడిఎంకె ఎంఎల్ఏలు భావిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. డిఎంకె.. ఎఐడిఎంకె చర్చలుడ? ఈ పరిణామాలు జరుగుతుండగానే ప్రభుత్వ ఏర్పాటు దిశలో డిఎంకె, ఎఐడిఎంకె నేతలు చర్చిస్తున్నారంటూ కొన్ని ఛానళ్లలో వచ్చిన వార్తలు కలకలం రేపాయి. బిజెపి, కాంగ్రెస్‌లను దూరంగా ఉంచి, మిగిలిన పార్టీల మద్దతుతో ప్రభత్వాన్ని ఏర్పాటు చేసే లక్ష్యంతో ఈ చర్చలు సాగుతున్నట్లు ఆ మీడియా సంస్థలు పేర్కొన్నాయి. అయితే, ఈ వార్తలను డిఎంకె నేతలు ఖండించారు.

# గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్ గా శ్రీసిటీ

**తిరుపతి బ్యూరో :**

డేటా సెంటర్ల నుంచి. మాన్యుఫ్యాక్చరింగ్ హబ్స్ వరకు. ఎకోసిస్టం నిర్మించడమే లక్ష్యం ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం(క్యారియర్ ఎసి పరిశ్రమ శంకుస్థాపనలో మంత్రి లోకేష్ గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్ గా శ్రీసిటీని అభివృద్ధి చేస్తామని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. రాష్ట్రంలో ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పించాలని, డేటా సెంటర్ల నుంచి మాన్యుఫ్యాక్చరింగ్ హబ్స్ వరకు ఎకోసిస్టం నిర్మించాలని లక్ష్యమని తెలిపారు. తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం శ్రీసిటీ పారిశ్రామిక పార్క్ లో క్యారియర్స్ ఎయిర్ కండిషనింగ్, రిఫ్రిజిరేషన్ యూనిట్ కు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం లోకేష్ మాట్లాడుతూ శ్రీసిటీ పారిశ్రామికవాడ దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఇక్కడ నూతనంగా చేపట్టిన ఈ ప్రాజెక్టు భారతదేశ డిజిటల్, ఎఐ అభివృద్ధిని ఆవిష్కరిస్తుందని పేర్కొన్నారు. మన యువతకు నైపుణ్యం, ఉపాధి కల్పన కోసం నైపుణ్యం పోర్టల్ ను తీసుకొస్తున్నామని తెలిపారు. దీనిద్వారా యువతకు పరిశ్రమలకు అవసరమైన శిక్షణ అందిస్తామని, క్లస్టర్ విధానంలో ముందుకు వెళ్తున్నామని వివరించారు. క్యారియర్ సంస్థ ఇక్కడ రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ సెంటర్ ను కూడా ఏర్పాటు చేయాలని కోరారు. విశాఖ గ్లోబల్ ఎఐ హబ్ గా రూపుదిద్దుకుంటోందన్నారు. డేటా సెంటర్ల ఏర్పాటు కేవలం ప్రారంభం మాత్రమేనని, డేటా సెంటర్ పరికరాల తయారీలో దేశం అగ్రగామిగా నిలవాల్సిన అవసరం ఉందని వివరించారు. ఇండియాస్ కూల్ క్యాపిటల్ గా రాష్ట్రం ఇండియాస్ కూల్ క్యాపిటల్ గా మన రాష్ట్రం ఇప్పటికే ప్రత్యేక గుర్తింపు సంపాదించిందని లోకేష్ తెలిపారు. తొమ్మిది ప్రముఖ ఎసి తయారీ సంస్థలు, 30కి పైగా కాంపోనెంట్, సరఫరా భాగస్వాములు, రూ.12 వేల కోట్ల పెట్టుబడులు, వేగంగా విస్తరిస్తున్న హెచ్ వివిసి ఎకోసిస్టమ్ -2027 నాటికి భారతదేశంలో ఎసి ఉత్పత్తిలో 60 శాతం మన రాష్ట్రం నుంచే జరగనుందన్నారు. 2028 నాటికి ఇది 80 శాతానికి చేరుతుందని, ఇది కేవలం వృద్ధి మాత్రమే కాదని, గ్లోబల్ పోటీ సామర్థ్యమని పేర్కొన్నారు. ఎఐ డేటా సెంటర్ల మొదలు తయారీ కేంద్రాల వరకు దేశ తొలి పూర్తిస్థాయి ఎకోసిస్టమ్ నిర్మించడమే రాష్ట ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. డేటా సెంటర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, రెన్యూవబుల్ ఎనర్జీ, కూలింగ్, థర్మల్ మేనేజ్ మెంట్, కాంపోనెంట్ మానుఫ్యాక్చరింగ్, స్కిల్డ్ వర్క్ ఫోర్స్ గా ఎకో సిస్టములు ఉంటాయని వివరించారు. డేటా సెంటర్ల నిర్మాణం, పవర్ ఎఐలో ప్రపంచవ్యాప్తంగా పెద్ద పోటీ నడుస్తోందని, మన రాష్ట్ర ఇప్పటికే ఈ రంగంలో ముందంజలో ఉందన్నారు. 2047 నాటికి రాష్టాన్ని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, దీనిని కచ్చితంగా సాధిస్తామని, భవిష్యత్ లో కూలింగ్ ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలిపారు. అనంతరం మంత్రి లోకేష్ ను సంస్థ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, క్యారియర్ గ్లోబల్ కార్పొరేషన్ ఛైర్మన్ అండ్ సిఇఒ డేవిడ్ ఎల్.గిట్లిన్, క్యారియర్ గ్లోబల్ కార్పొరేషన్ క్లైమేట్ సొల్యూషన్స్ ఏసియా పసిఫిక్, మిడిల్ ఈస్ట్ అండ్ ఆఫ్రికా ప్రెసిడెంట్ మేకేల్ ఎల్.గియర్జెస్, క్యారియర్ ఎయిర్ కండిషనింగ్, రిఫ్రిజిరేషన్ లిమిటెడ్ (క్యారియర్ ఇండియా) మేనేజింగ్ డైరెక్టర్ సుందరేశన్ నారాయణన్, క్యారియర్ గ్లోబల్ కార్పొరేషన్ ఆపరేషన్స్ సీనియర్




డేటా సెంటర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, రెన్యూవబుల్ ఎనర్జీ, కూలింగ్, థర్మల్ మేనేజ్ మెంట్, కాంపోనెంట్ మానుఫ్యాక్చరింగ్, స్కిల్డ్ వర్క్ ఫోర్స్ గా ఎకో సిస్టములు ఉంటాయని వివరించారు. డేటా సెంటర్ల నిర్మాణం, పవర్ ఎఐలో ప్రపంచవ్యాప్తంగా పెద్ద పోటీ నడుస్తోందని, మన రాష్ట్ర ఇప్పటికే ఈ రంగంలో ముందంజలో ఉందన్నారు. 2047 నాటికి రాష్టాన్ని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, దీనిని కచ్చితంగా సాధిస్తామని, భవిష్యత్ లో కూలింగ్ ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలిపారు. అనంతరం మంత్రి లోకేష్ ను సంస్థ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, క్యారియర్ గ్లోబల్ కార్పొరేషన్ ఛైర్మన్ అండ్ సిఇఒ డేవిడ్ ఎల్.గిట్లిన్, క్యారియర్ గ్లోబల్ కార్పొరేషన్ క్లైమేట్ సొల్యూషన్స్ ఏసియా పసిఫిక్‌డేటా సెంటర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, రెన్యూవబుల్ ఎనర్జీ, కూలింగ్, థర్మల్ మేనేజ్ మెంట్, కాంపోనెంట్ మానుఫ్యాక్చరింగ్, స్కిల్డ్ వర్క్ ఫోర్స్ గా ఎకో సిస్టములు ఉంటాయని వివరించారు. డేటా సెంటర్ల నిర్మాణం, పవర్ ఎఐలో ప్రపంచవ్యాప్తంగా పెద్ద పోటీ నడుస్తోందని, మన రాష్ట్ర ఇప్పటికే ఈ రంగంలో ముందంజలో ఉందన్నారు. 2047 నాటికి రాష్టాన్ని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, దీనిని కచ్చితంగా సాధిస్తామని, భవిష్యత్ లో కూలింగ్ ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలిపారు. అనంతరం మంత్రి లోకేష్ ను సంస్థ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, క్యారియర్ గ్లోబల్ కార్పొరేషన్ ఛైర్మన్ అండ్ సిఇఒ డేవిడ్ ఎల్.గిట్లిన్, క్యారియర్ గ్లోబల్ కార్పొరేషన్ క్లైమేట్ సొల్యూషన్స్ ఏసియా పసిఫిక్‌డేటా సెంటర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, రెన్యూవబుల్ ఎనర్జీ, కూలింగ్, థర్మల్ మేనేజ్ మెంట్, కాంపోనెంట్ మానుఫ్యాక్చరింగ్, స్కిల్డ్ వర్క్ ఫోర్స్ గా ఎకో సిస్టములు ఉంటాయని వివరించారు. డేటా సెంటర్ల నిర్మాణం, పవర్ ఎఐలో ప్రపంచవ్యాప్తంగా పెద్ద పోటీ నడుస్తోందని, మన రాష్ట్ర ఇప్పటికే ఈ రంగంలో ముందంజలో ఉందన్నారు.పోషిస్తుందని తెలిపారు. అనంతరం మంత్రి లోకేష్ ను సంస్థ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, క్యారియర్ గ్లోబల్ కార్పొరేషన్ ఛైర్మన్ అండ్ సిఇఒ డేవిడ్ ఎల్.గిట్లిన్, క్యారియర్ గ్లోబల్ కార్పొరేషన్ క్లైమేట్ సొల్యూషన్స్ ఏసియా పసిఫిక్‌వైస్ ప్రెసిడెంట్ మైక్ డుయిజర్, చీఫ్ పీపుల్ అండ్ కమ్యూనికేషన్స్ ఆఫీసర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నడియా విల్లెనెవ్, శ్రీసిటీ కో-ఫౌండర్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌టిఆర్ ఆసుపత్రి పనితీరుపై విచారణ జరపాలి

**విశాఖ కలెక్టరేట్ : పల్లె వెలుగు మే 6**



అనకాపల్లి జిల్లా కేంద్రంలో ఉన్న ఎన్‌టిఆర్ ఆసుపత్రి పనితీరు అత్యంత లోపభూయిష్టంగా ఉందని, వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, రోగులకు సరైన వైద్య సేవలు అందడం లేదని పలువురు జెడ్‌పిటిసి సభ్యులు తీవస్థాయిలో ధ్వజమెత్తారు. విశాఖపట్నం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అధ్యక్షతన 1 నుండి 7వ స్థాయీ సంఘాల సమావేశాలు బుధవారం జరిగాయి. ఈ సమావేశాలకు ముఖ్య కార్యనిర్వాహణాధికారి పి.నారాయణమూర్తి, ఉప ముఖ్యకార్యనిర్వాహణాధికారి కె.రాజ్‌కుమార్ హాజరై, జిల్లాలో అమలవుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. సంబంధిత శాఖల అధికారులు పూర్తి వివరాలతో నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ప్రస్తుత వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రజా ఆరోగ్యం, తాగునీటి సరఫరా, ఉపాధి హామీ పనులపై విస్తృతంగా చర్చించారు. సభలో ముఖ్యంగా వైద్య శాఖ పనితీరుపై ప్రజా ప్రతినిధులు పలు సమస్యలను ప్రస్తావించారు. అనకాపల్లి ఎన్‌టిఆర్ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం, అవసరమైన ఔషధాలు, పరికరాల కొరతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల తల్లి- శిశువు మృతి చెందిన ఘటనపై విచారం వ్యక్తం చేస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రుల్లో అవినీతి ఆరోపణలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యాశాఖపై చర్చలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, భద్రత, మిడ్డే మీల్స్ నాణ్యతపై సమీక్షించారు. కె.కోటపాడు పాఠశాల వద్ద గోడ తొలగించిన ఘటనపై తీవ్ర చర్చ జరగగా, అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టిన వారిపై కేసు నమోదు చేయాలని చైర్‌పర్సన్ ఆదేశించారు. ఎస్.రాయవరంలో ఉన్న పాఠశాలలో వయస్సు మించిన వంటమనిషిని తొలగించాలని సూచించారు. జాతీయ ఉపాధి హామీ పథకం అమలుపై చర్చిస్తూ, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో ఉపాధి పనులు నిర్వహిస్తున్న కార్మికులకు వేసవి కాలంలో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని చైర్‌పర్సన్ సుభద్ర సూచించారు. ఓఆర్ఎస్ తాగునీరు, ఫస్ట్ ఎయిడ్ వంటి మౌలిక సదుపాయాలు అందిస్తున్నామని అధికారులు తెలిపారు. పనుల నిర్వహణకు సంబంధించి రూ.2 కోట్లు తక్షణ నిధులుగా విడుదలయ్యాయని, మొత్తం రూ.10.50 కోట్లు మంజూరైనట్లు వివరించారు. ఫేషియల్ అటెండెన్స్ యాప్‌లో సాంకేతిక సమస్యలు ఉన్నాయని అనంతగిరి జెడ్‌పిటిసి సభ్యులు దీసరి గంగరాజు ప్రస్తావించగా, వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు. ఫేషియల్ క్యాప్చర్ సమయం వృథా కాకుండా ఉండేందుకు కార్మికుల వేతనంలో రూ.25 పెంపు చేసి, కొత్త మొబైల్ పరికరాలు అందజేయనున్నట్లు తెలియజేశారు. సివిల్ సప్లై అంశాలపై చర్చలో రేషన్ సరుకుల నాణ్యతపై సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. రేషన్ సరుకుల్లో నాణ్యత లోపాలు ఉన్నాయని, డీలర్ల నిర్లక్ష్యం వల్ల లబ్ధిదారులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని సభ్యులు పేర్కొన్నారు. ఈ అంశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు చైర్‌పర్సన్ సుభద్ర ఆదేశించారు. గిరిజన ప్రాంతాల్లో సరఫరా అలస్యమైతే 10 రోజుల లోపు పూర్తి చేయాలని, అదనంగా పంచదార, రాగి పిండి సరఫరా చేయాలని సూచించారు. సామాజిక సంక్షేమ పథకాల కింద ఎస్‌సి, ఎస్‌టి, బిసి వర్గాలకు అందించే రుణాలు, సబ్సిడీపై సమస్యలు ఉన్నాయని సభ్యులు ప్రస్తావించారు. సబ్సిడీ విడుదలలో జాప్యం కారణంగా లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. హాస్టళ్లలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని అధికారులకు చైర్‌పర్సన్ సూచించారు. మధ్యాహ్నం 2 గంటలకు సమావేశాలు పున్నప్రారంభించబడి, ఉపాధి హామీ పథకం, నర్సరీల అభివృద్ధి వంటి కార్యక్రమాల్లో మూడు జిల్లాల్లో గణనీయమైన పురోగతి సాధించినట్లు అధికారులు నివేదించారు. సమావేశం ముగింపులో గ్రామీణ మౌలిక వసతులు, గృహనిర్మాణం, పింఛన్లు, విద్య, ఆరోగ్య రంగాలకు సంబంధించిన పెండింగ్ పనులను నిర్ణీత గడువుల్లో పూర్తి చేయడానికి విభాగాల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని చైర్‌పర్సన్ సూచించారు. ప్రతి శాఖ తన చర్యా ప్రణాళికను సిద్ధం చేసి, స్థాయి సంఘాలలో తీసుకున్న తీర్మానాల అమలు పురోగతిపై క్రమం తప్పకుండా నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఏజెన్సీలో అసంపూర్తి రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలి సిపిఎం జెడ్‌పిటిసి దీసరి గంగరాజు డిమాండ్ అల్లూరి సీతారామరాజు జిల్లాలో పదు రోడ్ల నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉన్నాయని, వాటిని సత్వరం పూర్తి చేయాలని, అనంతగిరి మండలం అనంతగిరి నుండి మాలింగవలస, పాతకోట, రేగం తేనెపుట్టువరకు రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని, ఏకలవ్య పాఠశాలకు వెళ్లే రహదారి రోడ్డు నిర్మాణం సకాలంలో పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ డిపార్ట్‌మెంట్ ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ అధికారులను సిపిఎం అనంతగిరి జెడ్‌పిటిసి సభ్యులు దీసరి గంగరాజు డిమాండ్ చేశారు. జిల్లా పరిషత్ సమావేశంలో పలు అంశాలను సమావేశం దృష్టికి ఆయన తీసుకొచ్చారు. ఉపాధి పనుల్లో పనిచేస్తున్నా ఫేషియల్ అవకపోవడం వల్ల ఆబ్‌సెంట్ పడుతుందన్నారు. గతంలో మాదిరిగానే పని చేసిన లబ్ధిదారులకు మస్టర్ వేసి పేమెంట్ చేయాలని డిమాండ్ చేశారు. విశాఖపట్నం కెజిహెచ్ కేంద్రంగా ట్రైబల్ సెల్ పనితీరు మారాలన్నారు. అల్లూరి ఏజెన్సీ నుండి అత్యవసర వైద్యం నిమిత్తం కెజిహెచ్‌కు వెళ్లినప్పుడు రోగులు మరణిస్తే అంబులెన్స్ ఏర్పాటుచేసి బాధిత కుటుంబ సభ్యులతోనే పెట్రోలు, డీజిల్ వేయించుకుంటున్నారని ఈ విషయంపై తాను పలు సమావేశాలలో ప్రస్తావన చేసినప్పటికీ ఎటువంటి మార్పు లేదన్నారు. గిరిజనుల కోసం రూ.కోట్లు ఖర్చు పెడుతున్నామని చెబుతూనే, నిరుపేద గిరిజన కుటుంబంతోనే డబ్బులు కట్టిస్తున్నారని, ఇప్పటికైనా తీరు మారాలని, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఈ సమస్యకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. పిహెచ్‌సిల్లో ఆధార్ లేదని వైద్య చేయకుండా వెనక్కి పంపిస్తున్నారని సభ ముందు ఉంచారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com